విశాఖలో పవన్‌కు ఘన స్వాగతం

-నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో భేటీ

-ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడతారని సమాచారం

-త్వరలో జిల్లాలో పర్యటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: జన సేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం విశాఖ పట్నం వస్తున్నారు. ఆయన హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక విమానంలో నగరానికి చేరుకుని నోవాటెల్ హెూటల్‌లో బస చేస్తారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కర్తలతో సమావేశం అవుతారు. అందరితో ఒకేసారి కాకుండా ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడతారని సమాచారం. ఉమ్మడి విశాఖ పట్నం జిల్లా (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి)లో మూడు లోక్‌సభ, 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. రాబోయే ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసేందుకు చాలామంది ఉవ్విళ్లూరుతున్నారు. ఇటీవల కాలంలో సీనియర్ నాయకులు చాలామంది చేరారు. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఇటీవల పార్టీలో చేరారు. ఎటువంటి బాధ్యత ఇచ్చినా పనిచేస్తానని ప్రకటించారు. విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షునిగా పంచకర్ల రమేశ్‌బాబు ఉన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉంది. విశాఖ సిటీ అధ్యక్షునిగా ఇటీవలె ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు. ఇంకా శివశంకర్, బొలిశెట్టి సత్య, కోన తాతారావు వంటి నేతలు ఉన్నారు. అలాగే సుందరపు విజయకుమార్ (ఎలమంచిలి), పసుపులేటి ఉషాకిరణ్ (ఉత్తరం), పంచకర్ల సందీప్ (భీమిలి) వంటివారు నియోజకవర్గ సమన్వయకర్తలుగా ఉన్నారు. సామాజిక వర్గాల బలం, సీనియారిటీ...ఇలా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని అవకాశం కల్పించాలని పార్టీ అధినేత ఆలోచన. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన మధ్య పొత్తు మిగతా 2లో

పోరాటల పౌరుషల గెడ్డ ఉత్తరాంధ్ర

అప్పుడు చంద్రబాబు నెలకో ఐటీ కంపెనీని సిటీకి తీసుకొచ్చారు..

2 లో

విశాఖను విషాదపట్నంగా మార్చేశారు..

మిలాన్- 2024కు పకడ్బందీ ఏర్పాట్లు

-పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున

-పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 19 నుంచి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ విశ్వనాథన్, ఇతర అధికారులతో కలిసి బీచ్ రోడ్లో జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు. మిలాన్ వేడుకల విజయవంతానికి పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు హార్బర్ ఫేజ్, 24 నుంచి 27 వరకు సీ ఫేజ్ మిలాన్ -2024 కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో నేవీ వైపు నుంచి ఇప్పటి వరకు చేపట్టిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం నుంచి సోమవారం వరకు జరిగే ట్రైల్ రన్ వేడుకల గురించి కూడా తెలుసుకున్నారు. వేడుకలను వీక్షించేందుకు లక్షలాది మంది ప్రజలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సూచించారు. బీచ్ రోడ్డులో మొత్తం 30 ఎన్ క్లోజర్లు, 30 ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేశామని నేవీ మిగతా 2లో

టీడీఆర్‌ల ముసుగులో అదనపు అంతస్తుల జోరు!

'గ్రేటర్' జోన్-7లో మాయాజాలం -నిబంధనలకు తూట్లు

-సొంత జేబులు నింపుకోవడానికే టౌన్ ప్లానింగ్ యంత్రాంగం పాకులాట -అక్రమ నిర్మాణదారులతో చెట్టాపట్టాల్

(సూర్య ప్రతినిధి-అనకాపల్లి)

'గ్రేటర్' జోన్-7(అనకాపల్లి)లో టీడీఆర్‌ల ముసుగులో అక్రమ నిర్మాణాల జోరందుకున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నా అధికారులు అటు వైపు కన్ను వేయడంలేదట. అసలు విషయం ఎంటా అని ఆరా తీస్తే... సాక్షాత్తు టౌన్ ప్లానింగ్ అధికారులే టీడీఆర్ కొనుక్కొని అదనపు అంతస్తులు కట్టుకొమ్మంటూ సలహాలు ఇస్తుండడం విశేషం. ఫలితంగా జీవీఎంసీ ఖజానాకు భారీగానే గండి పడుతుండడం, అయినా నవ్విపోదురు లే నాకేటి సిగ్గు అన్న చందంగా ఇక్కడి ప్రణాళికా విభాగం అధికారులు వ్యవహరిస్తున్నారు. అనకాపల్లి టౌన్ ప్లానింగ్ విభాగం ఆ శాఖ ఉద్యోగస్తులకు కాసుల వర్షం కురిపిస్తుంది అనడం అతిశయోక్తి కాదు అన్నది బాహాటంగానే వినిపిస్తున్న రహస్యం. అక్రమ నిర్మాణాలకు అండగా సాక్షాత్తు టౌన్ ప్లానింగ్ అధికారులే కొమ్ముకాస్తుండడం చూస్తే జీవీఎంసీ ఖజానా కంటే టౌన్ ప్లానింగ్ అధికారుల ఖజనానే నిండుగా మిగతా 2లో

ముహూర్తం

దగ్గర పడుతోంది..!

తెదేపా ఆశావాహుల్లో ఉత్కంఠ
శంఖారావం విజయవంతంతో
అందరి ఆశలు సజీవం.
మన్యం జిల్లా అభ్యర్థిత్వాలపై దాదాపు కొలిక్కి..!

పార్వతీపురం ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్: జిల్లాలో ఎన్నికల హడావుడి వచ్చేసింది. ఏ రచ్చబండ నాలుగు రోడ్ల కూడలి వద్ద నలుగురు కూడితే ఏ పార్టీ ఎవరికి టిక్కెట్టు ఏ అభ్యర్థి గెలిచే అవకాశాలు ఎవరెవరు పోటీలో నిలిచి ఉంటారన్న ఊసులు తప్పితే మరొకటి వినపడటం లేదు. అధికార వైఎస్ఆర్సిపి ప్రతిపక్ష (టిడిపిజనసేన) కూటమి పార్టీలు ఇప్పటికే మొదటి దశ ప్రచారాలను ముగించుకొని ఎన్నికల శంఖారావం పూరించడంతో జిల్లా ప్రజలు ఎన్నికల వాతావరణం లోకి దాదాపు వెళ్లిపోయారని చెప్పక తప్పదు. వారం రోజులుగా శంఖారావం పేరిట ఏదేప జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి యువ గళం సృష్టికర్త నారా లోకేష్ శంఖారావసభలు శ్రీకాకుళం పార్వతీపురం మన్యం విజయనగరం జిల్లాలలో ఊహించిన దాని కంటే విజయవంతం కావడంతో కొన్ని ప్రత్యేక నియోజకవర్గలోలతప్పితే మిగిలిన చోట్ల ఆశిస్తున్న ఆశావాహుల తాకిడి ఎక్కువగా ఉన్నచోట్ల అభ్యర్థుల్లో ఉత్కంఠ మరింత పెరిగిందని చెప్పక తప్పదు. ఆయా నియోజకవర్గాల్లో సభలో విజయవంతం తామంటే తామే కారణమని అధిష్టానం దృష్టిలో పడేందుకు చేయని శ్రమ లేదు. ఆ శ్రమ తమకు ఈసారి టిక్కెట్టు కట్టబెడుతుందన్న గంపెడు ఆశతో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు టికెట్ల పందేయడానికి సమయం మిగతా 2లో

ఎంత అంటే అంతే!

ఎంత తూస్తే..అంతే!

- అమ్మో.. నరసన్నపేట మార్కెట్
- వర్తకుల ఇష్టానుసారంగా విక్రయాలు
- దగాపడుతున్న వినియోగదారులు
- మార్కెట్‌పై కొరవడిన పర్యవేక్షణ

నరసన్నపేట, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్ : ఆహార పదార్థాలు, కూరగాయలు కిరాణా సామాన్లు, పండ్లు ఇతర సరుకులు కొనుగోలు చేసేటప్పుడు కొసరు ముగ్గు అని అడిగితే వ్యాపారులు కాస్తంత ఎక్కువ తోకం ఇచ్చేవారు. ప్రస్తుతం తక్కెళ్లు పోయి వాటి స్థానంలో డిజిటల్ ఖాతాలు వచ్చాయి. దీంతో పక్కాగా తోకం వేస్తున్నారు. ఒక గ్రాము రెండు గ్రాములు మూడు గ్రాములు ఎక్స్ట్రా వచ్చిందని లెక్కలు చెబుతున్నారు. ప్రతిదీ బంగారం తూచినట్టుగా భావిస్తున్నారు. తూనికిరాల కాటాలో హెచ్చుతగ్గులు ఉంటాయని ప్రతి ఒక్కరికి తెలిసిందే. కానీ ఎలక్ట్రానిక్ కాటాల్లో కూడా వినియోగదారులను ఎక్కువ మోసం చేయవచ్చని నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో జరిగే సంఘటన నిరూపిస్తున్నాయి. నరసన్నపేట పట్టణం వాణిజ్య కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది. అదే స్థాయిలో వినియోగదారులను కూడా మోసం చేసే సంఘటనలు అదే స్థాయిలో జరుగుతున్నాయి . చిల్లర దుకాణాలు చికెన్ షాపులు, కూరగాయుల మార్కెట్లు పండ్ల దుకాణాలు, హెూల్ సేల్ షాపులు బంగారం దుకాణాలు పై తూనికలు కొలతల శాఖ అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో వ్యాపారులు ఇష్టానుసారం వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారు. తోకములో తేడా ఉందని, ధరలో తేడా ఉందని వినియోగదారులకు అనుమానం వచ్చినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. షాపు యజమానులు ధరల పట్టికలతోఏర్పాటు చేయవలసిన నోటీసు బోర్డు ఏ షాపులోనూ కానరాదు. అధికారులు వాటిపై దృష్టి సారించకపోవడం వారికి వచ్చే మామూలతో మామూలుగానే వెళ్లిపోవడం జరుగుతుంది. ప్రజలు తీవ్రస్థాయిగా నష్టపోతున్నారు. కొన్ని దుకాణాల్లో సీల్ లేకుండా తూకం వేయడం, తూకంరాళు వినియోగించడం నాణ్యత లేని వస్తువులు అమ్మకం చేస్తూ ఉన్న వినియోగదారులకు అభయ అస్త్రమించే ప్రభుత్వ మిగతా 2లో

కొణతాలతో రాజకీయ పరిస్థితులపై చర్చించిన పవన్ కల్యాణ్

- విశాఖలో పర్యటించిన పవన్ కల్యాణ్
- పవన్‌కు సాదర స్వాగతం పలికిన కొణతాల
- ఇది మర్యాదపూర్వక భేటీయేనన్న జనసేన పార్టీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: జనసేనాని పవన్ కల్యాణ్ నేడు విశాఖలో పర్యటించారు. పార్టీ నేత కొణతాల రామకృష్ణ నివాసానికి వెళ్లారు. పవన్ కు సాదర స్వాగతం పలికిన కొణతాల శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడు కున్నారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు. ఇది మర్యాదపూర్వకంగా జరిగిన భేటీ అని మిగతా 2లో

ఎమ్మార్వో నివేదికకే

దిక్కు లేదాయే..!

పక్కాగా ప్రభుత్వ స్థలమని పేర్కొన్నా ఆగని నిర్మాణం

సహకరిస్తున్న జీవీఎంసీ టౌన్ ప్లానింగ్

చినముషిడివాడలో చోటా నేత బడా కబ్జా

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వ్యవస్థ లంటే లెక్క లేదు....కబ్జాలకు అడ్డుకట్ట వేసేవారే లేరు... సాక్షాత్తూ ఎమ్మార్వో ఇచ్చిన నివేదికకే దిక్కు లేదు...పక్కాగా ప్రభుత్వ స్థలమని ఎమ్మార్వో లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చి నెల రోజులైనా ప్రభుత్వ స్థలంలో నిర్మాణం ఆగలేదంటే కబ్జాదారులకు మిగతా 2లో

విశాఖను విషాదపట్నంగా మార్చేశారు..

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: సీఎం జగన్ అర్జునుడు కాదని.. ఆయన ఒక భస్మాసురుడని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ఆరోపించారు. ఆదివారం విశాఖ సౌత్‌లో శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభలో నారా లోకేష్ ప్రసంగించారు. టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు హయాంలో విశాఖను జాబ్ క్యాపిటల్‌గా చేస్తే జగన్ గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చారని విరుచుకుపడ్డారు. యూత్ గర్జనకు తాడేపల్లి పిల్లికి తడిసిపోతుందని సెటైర్లు వేశారు. భూ దందాకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఎమ్మార్వో ను కూడా ఈ వైసీపీ నేతలు చంపేశారని ఆందోళన వ్యక్తం చేశారు.జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సింహాచలం దర్శనానికి ఎందుకు రావడం లేదని ఓ మహిళ తనను అడిగిందని గుర్తుచేశారు. జగన్‌కు ఆదాయం ఎక్కడ ఎక్కువ వస్తుందో అక్కడికీ వెళ్తాడని సమాధానం ఇచ్చారు. 'మన డబ్బులు లూటీ చేసి పేపర్, టీవీ లు పెట్టాడు... అవి మన డబ్బులే' అని చెప్పారు. జగన్‌కు

హైదరాబాద్‌లో ఒక ఇల్లు, విశాఖలో, తాడే పల్లిలో ప్యాలెస్‌లు ఉన్నాయని.. కేవలం రెండు నెలల్లో వాటన్నిటినీ లాక్కుం టామని వార్నింగ్ ఇ చ్చారు. విశాఖ రాజ ధాని అని ఎప్పుడు చెప్పాడో అప్పటి నుంచి ఇక్కడ అనేక విధ్వంజరుగు తున్నాయని అన్నారు. మద్యపానం నిషేధం చేశాకే ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వెళ్తానని జగన్ అన్నాడు... మరీ ఇప్పుడు ఎందుకు ఎన్నికలకు సిద్ధం అయ్యాడు అని ప్రశ్నించారు

ఆ మంత్రి ఆమ్లెట్లు వేసుకునే పనిలో ఉన్నాడు

లక్ష కోట్లు ఆస్తి, లక్ష రూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల నీళ్లు తాగిన జగన్ పెత్తందారుడని మండిపడ్డారు. ఆయన ఒక జలగ మాదిరిగా తయార య్యారని విమర్శించారు. గన్నవరం పోర్ట్, కృష్ణ పట్నం పోర్ట్‌లను లాగేశాడని.. ఇదే పరిస్థితి గంగవరం పోర్ట్‌కు కూడా రాబోతుందని హెచ్చరించారు. జగన్ రోజు ఇసుక తింటాడు..ఇసుక పైన రోజుకు 3 కోట్లు రూపాయలు సంపాదిస్తున్నారని మండిపడ్డారు. గూగుల్‌లో 6093 అని కొడితే ఖైదీ జగన్ ఫొటో వస్తుందని ఆక్షేపించారు. జగన్ ఒక అద్భుతమైన కటింగ్ ఫైటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. కరెంట్ చార్జీలు పెంచి బాదుడే బాదుడు.... చెత్త పన్ను పెంచి బాదుడే బాదుడు అని విమర్శించారు. రానున్న రోజుల్లో గాలి పైన కూడా పన్ను వేస్తాడని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ అని ఆరోపించారు. అవసరం అయితే విశాఖ ఉక్కును టీడీపీ అధికారంలోకి రాగానే తామే నడిపిస్తామని స్పష్టం చేశారు. కోడి గుడ్డు మంత్రి అమర్నాథ్ ఆమ్లెట్లు వేసుకునే పనిలో ఉన్నాడని సెటైర్లు వేశారు.ఈ కోడి గుడ్డు మంత్రిని చూసి ఉన్న కంపెనీలు కూడా వెళ్లిపోతున్నాయని ఎద్దేవా చేశారు. టి. డి.ఆర్ లు పేరిట లక్షల కోట్లు కుంభకోణం జరుగుతుం దన్నారు. ఇప్పుడు జగన్ అన్యాయంగా కడుతున్న భవనాలను తాము అధికారం లోకి రాగానే ..వాటిని ప్రజల కోసం వాడుతామని చెప్పారు. ఏయూలో ప్రసాద్ రెడ్డి అనే ఒక వెదవని పెట్టారని అన్నారు. గతంలో జగన్ వద్దు అన్న ఒక వ్యక్తికి తాము టికెట్ ఇచ్చామని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పక్క ఇళ్లను కట్టిస్తామని తెలిపారు. స్వర్ణ కారులకు ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వైసీపీ నేతల కోసమే తాను ఒక రెడ్ బుక్కును తయారుచేశానని తేల్చిచెప్పారు. ఈ ఎర్ర బుక్కు పై వైసీపీ ప్రభుత్వం నాన్ బెయిల్‌బుల్ వారెంటి కేసు పెడతామని అంటున్నారని.. వారికి దమ్ము ఉంటే రావాలని.. తాను ఈరోజు విశాఖలోనే ఉన్నానని సవాల్ విసిరారు.తనపైన కూడా సైకో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కేసు, అలాగే 22 కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు.అయినా సరే తాను తగ్గేదేలేదని సవాల్ విసిరారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు తనకు పవన్ అన్న అండగా నిలబడ్డారని తెలిపారు. అప్పుడు ఆయన్ని కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని చెప్పారు. ఈ పేటియం బ్యాచ్‌కు ఏం పని లేదని విరుచుకుపడ్డారు. 5 రూపాయలు ఇస్తే పనికిమాలిన పోస్టులు పెడుతున్నారని నారా లోకేష్ తీవ్ర

పేకాట ఆడుతూ తొమ్మిది మంది అరెస్టు

పాచిపెంట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మండలంలో విశ్వనాధ పురం గ్రామానికి సంబంధించిన తొమ్మిది మంది పేకాట ఆడుతూ ఆదివారం సాయం త్రం అరెస్టు చేసినట్లు ఎస్సై పి నారాయణ రావు తెలిపారు. విశ్వనాధ పురం గ్రామం సమీపంలో పేకాట ఆడుతుండగా ఎస్ ఐ పి నారాయణ రావు కి వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా తొమ్మిది మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగిందని, వారి వద్ద నుండి 5 వేల 860 రూపాయలను స్వాధీనం చేసుకుని ఆ తొమ్మిది మంది వ్యక్తులు పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ పి నారాయణరావు విలేకరులకు తెలియజేశారు జరిగిందని తెలిపారు.

100 అక్రమ మద్యం బాటిళ్లు తరిస్తున్న వ్యక్తిని పట్టుకొన్న పోలీసులు

వంగర, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అక్రమంగా100 మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొన్నట్లు ఎస్ ఐ జనార్ధననాయుడు తెలిపారు.ఆదివారం నాడు రాత్రి 8.30గంటలు సమయంలో మద్ధి వలస మద్యం షాపు నుండి కొని తీసు కెల్తున్న కొప్పర గ్రామానికి చెందిన ఈ వ్యక్తి వద్ద నుండి పట్టు కొని స్వాదీనం చేసు కొన్నట్లు తెలిసింది.పట్టుబడ్డ ఈ వ్యక్తి మద్ధివలస గ్రామం దాటు తుండగా కొప్పర గ్రామానికి చెందిన ఈ వ్యక్తి ని పట్టు కొని ఆయన్ని కస్టడీలోకి తీసుకొన్నట్లు వివరించారు. ఈ అక్రమ మద్యం నుస్వాధీనం చేసుకొన్నారు. అక్ర మంగా తభారీ ఎత్తున మద్యం బాటిళ్లు ను తరలిస్తున్న ఈయన పై కేసు నమోదు చేశారు. ముందుగా అక్రమ మద్యం తరిలిస్థున్న ట్లు సమాచారం మేరకు మాటువేసి మద్యం బాటిల్లతో ఈయన్ని పట్టుకొన్నారు. మరి బ్రాండీ షాపు లో నుండి ఒకే వక్తికి 100 బాటిల్స్ ఇవ్వడం అన్నది చూస్తే మరి ఎంత స్కాం జరుగుతుందో పోలీసులకు తెలియాలి మరి. మరి దీనిపై ఏమి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి మరి.

విశాఖిలో పవన్‌కు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

కుదిరింది. బీజేపీ కూడా రేపో మాపో కూటమిలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఎవరికి ఎన్ని సీట్లు, ఎక్కడ అనేది ఇంకా ఖరారు కాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ విశాఖపట్నం వస్తున్నారు. టికెట్లు ఆశిస్తున్న వారితో పాటు నియోజకవర్గ సమన్వయకర్తలను నోవాటెల్ హోటల్‌కు రావాలని పార్టీ కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. ఎంతమందికి పోటీ చేసే అవకాశం వస్తుంది?, రాని వారు ఏమి చేయాలి?, భవిష్యత్తులో వారికి లభించే ప్రాధాన్యం ఏమిటి?, ఈ కీలక సమయంలో పొత్తు పెట్టుకునే పార్టీలతో సమన్వయం చేయాల్సిన ఆవశ్యకత వంటి విషయాలను పవన్‌కల్యాణ్ వివరిస్తారని తెలుస్తోంది. అదేవిధంగా పవన్‌కల్యాణ్ ఉమ్మడి జిల్లాలో త్వరలో పర్యటించే అవకాశం ఉంది. ఆ పర్యటనకు సంబంధించి కూడా నేతలతో చర్చించనున్నారు.

మిలాన్- 2024కు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదే మాదిరిగా సామాన్య ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ వైపు కూడా ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అటు వీఐపీలకు, ఇటు సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.వీవీఐపీ, వీఐపీ రక్షణ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు చెప్పారు. ప్రజలు వీక్షించేందుకు అనువుగా బీచ్ ఏరియాలో బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి, బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో భాగంగా ముందుగా ఆయా విభాగాల అధికారులు వేదుకలు జరిగే ప్రాంతాల్లో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. సీసీ టీవీ కెమెరాలు, ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఏపీఐఐసీ, ఏయూ గ్రౌండ్స్‌లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్న నేపథ్యంలో ఎలాంటి లోపం జరగకుండా అన్ని విభాగాల అధికారులు, నేవీ అధికారులు సమన్వయం వహించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.జీవీఎంసీ సీఎం సాయికాంత్ వర్మ, పలువురు నేవీ కమాండర్లు, లెఫ్టినెంట్ కమాండర్లు, పోలీసు అధికారులు వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్ %డ%బి, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టీడీఆర్‌ల ముసుగులో అదనపు అంతస్తుల జోరు!

(మొదటి పేజీ తరువాయి)

ఉందని బిల్డర్స్ అనే స్థాయికి వెళ్ళింది జోన్ -7 అధికారుల నిర్వాకం. 50 గజాల లోపు టీడీఆర్ ఉన్నా 150 గజాల వరకు, అదనపు అంతస్తులైతే వాళ్ల ఇష్టం అన్నట్టు కట్టేస్తున్నారు. మొత్తంగా టీడీఆర్ ముసుగులో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి మాత్రం టౌన్ ప్లానింగ్ అధికారులు ఒత్తాసు పలకడం, అనుమతులు పట్టించుకోవడం తో మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా అనకాపల్లి జోన్ పరిధిలో నిర్మాణాలు జోరు అందుకున్నాయి

కొణతాలతో రాజకీయ పరిస్థితులపై చర్చించిన పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పార్టీ వెల్లడించింది. ఉత్తరాంధ్రలో బలమైన నేతగా ఉన్న కొణతాల రామకృష్ణ చాలాకాలంగా రాజకీయాలకు దూరంగా ఉండి, ఇటీవలే జనసేనకు దగ్గరయ్యారు. అయితే, కొణతాల వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కొణతాల అనకాపల్లి పార్లమెంటు స్థానం బరిలో దిగుతారని వార్తలు రాగా, తాజాగా అనకాపల్లి ఎంపీ బరిలో నాగబాబు పేరు కూడా తెరపైకి వచ్చింది. దీనిపై జనసేన అధినాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

అనకాపల్లిలో ఫిబ్రవరి 20న డ్వాక్రా సమన్వయ సదస్సు

అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అనకాపల్లి మండలం సత్యనారాయణ పురం పంచాయతీ మూలపేట గ్రామంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వ)కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు డి.డి.వరలక్ష్మి మాట్లాడుతూ అనకాపల్లి దొడ్డి రామునాయుడు పవన్, సిఐటియు కార్యాలయంలో ఫిబ్రవరి 20 మంగళవారం జరుగు " స్వయం సహాయ సంఘాలు - మహిళా సాధికారత " అనే అంశంపై జరుగు సదస్సుకు మహిళలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, జిల్లా ప్రతినిధి వర్గం అందరూ హాజరవుతున్నారని అనేక అంశాలపై చర్చిస్తారని తెలిపారు. కావున స్వయం సహాయక సంఘాలు మహిళలు అందరూ ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు.

ముహూర్తం దగ్గర పడుతోంది..!

(మొదటి పేజీ తరువాయి)

ఆసన్నం కావడం ఇప్పటికే అధిష్టానం పార్వతిపురం మన్యం జిల్లాలో నియోజకవర్గాల టికెట్ విషయంలో ఒక ఆలోచనకు వచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. జిల్లాలో పాలకొండ , కురుపాం, పార్వతిపురం, సాలూరు నియోజకవర్గాలు ఉండగా పార్వతీపురం మినహా మిగిలిన చోట్ల పోటీ ఎక్కువగా ఉంది. లోకేష్ ఉత్తరాంధ్ర పర్యటన ముగుస్తున్న దరిమెల పర్యటనలకు సమాంతరంగా ఆయా నియోజకవర్గాల పరిధిలో నాయకుల కార్యకర్తల అభిప్రాయాలతో పాటు ప్రజల నాడి ఇతరత్రా అంశాలపై సమాంతరంగా సమాచార సేకరణ పార్టీ వర్గాలు చేపట్టినట్లు తెలుస్తుంది. తో పాటు ఇప్పటికే అధిష్టానం మూడు నాలుగు విధాలుగా చేపట్టిన సర్వేలు ఆధారంగా ఇక్కట్ల కేటాయింపు పై ఉలిక్కి వస్తారని అన్నింటినీ వారం పది రోజుల్లో పొత్తుల సమీకరణాలు గణించుకొని అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు రాజకీయ పండితుల విశ్లేషణ ఆ క్రమంలో వడపతలో చివరి దశకు పాలకొండ నియోజకవర్గం నుండి ప్రస్తుత తేదేపా పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణతోపాటు సీతంపేట మండలానికి చెందిన అమరక ప్రసాద్ రావు పేర్లు పరిశీలనకు వచ్చినట్లు శ్రేణుల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే గురుకుల నియోజకవర్గం నుండి ప్రస్తుత ఇంచార్జ్ తోయక జగదీశ్వరి తో పాటు ఇటీవల దేదేపా రాష్ట్ర కార్యదర్శి పదవిని పొందిన వైరిచర్ల వీరేష్ దేవ్ పేర్లు సాలూరు నియోజకవర్గం నుండి ప్రస్తుత ఇంచార్జ్ గుమ్మడి సంధ్యారాణి తో పాటు తేజవతి అభ్యర్థుత్వాలు పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అయితే ఇది ఇలా ఉండగా ఇంతవరకు అధిష్టానంలో టికెట్లు పట్ల దిశా నిర్దేశం లేదని రానున్న రోజుల్లో టిడిపి జనసేన పార్టీలు ఇప్పటికే కలిసి వెళ్తుండగా భారతీయ జనతా పార్టీ అందులో భాగస్వామ్యం దాదాపు అయ్యే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మూడు పార్టీల పెద్దలు రాష్ట్ర రాజకీయాలపై సీట్లు పొత్తులపై పూర్తిస్థాయిలో చర్చించుకున్న తర్వాత కేటాయింపులు సీట్ల సర్దుబాటుఒక కొలిక్కి వచ్చిన మీదట అభ్యర్థులను ప్రకటిస్తారని అంతవరకు ఎవరి ఆలోచనలు వారివిగా కొట్టి పారేస్తుండడం కోసం మెరుపు. ఆశావాహుల ఉత్కంఠకు తెరపడి స్పష్టత రావాలంటే వారం పది రోజులు ఆగాల్సిందే.

ఎంత తూస్తే..అంతే!

(మొదటి పేజీ తరువాయి)

తూనీకలు కొలతల శాఖ వారు వ్యాపారుల వైపే తూనికలో మగ్గుచూపు తున్నారు. ఎవరైనా వినియోగదారులు తూనిక విషయంలో అడిగినా, ధరల విష యంలో ప్రశ్నించినా, ఆ వినియోగదారులతో వ్యాపారులు గొడవలకు దిగుతు న్నారు. అధికారుల అండా మాకు ఉందిలే అని వ్యాపారులు నిబ్బరంగా ఉన్నారు. వినియోగదారులను నిండా ముంచుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలనుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నాణ్యత లోపాలు బరువుల్లో తేడాలు అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్న అది కారులు మాత్రం దాడులు నిర్వహించకపోవడం కనీవినీ ఎరుగని విడ్డూరం. ప్రతి అట వ్యాపారులు వాడుతున్న కాటాలను తూకం రాళ్ళను తనిఖీ చేసి అధికారులు ముద్ర వేయవలసి ఉన్నా, అరిగిపోయిన తూకం రాళ్లతో వ్యాపారాలు చేసే వారే అధికంగా కనిపిస్తున్నారు. వారపు సంతలో దోపిడి: నరసన్నపేట పట్టణంలో ప్రతి సోమవారం వారపు సంత జరుగుతుంది. పరిసర గ్రామ ప్రజలు ఈ సంత పై ఆధారపడి కొనుగోలు చేస్తూ ఉంటారు. సంతలో తూనికరాల విషయంలో అనేక మాసాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి జరీమాణాలు వేయవలసిన అధికారులు, వసూళ్లకు పాల్పడి జోబు నింపుకున్న సంఘటనలే కనిపిస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. నరసన్నపేట వారపు సంతలో అధికమైన మోసాలు జరుగుతున్న పట్టించుకునే వారే లేరని, ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తూ అమ్మకాలు జరుపుతున్న వర్తకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో ఆదివారం రాత్రి జరిగిన సమీక్ష సమావేశంలో ఒక్కరి ముఖంలో నవ్వు లేదు. ఏంటో ఈ వి'చిత్రం'! (విశాఖపట్నం మేజర్‌న్యూస్)

25 న యూత్ హాస్టల్స్ మోటార్ సైకిల్ యాత్ర

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: చారిత్రక కొండ వెలగాడ కోటకు మోటార్ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వై.హెచ్.ఏ.ఐ) విశాఖ జిల్లా శాఖ కార్యదర్శి ఎం.డి. మజహర్ ఇబ్రహీం తెలిపారు. విజయనగర పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న చారిత్రిక కొండ వెలగడం కోటకు ఈనెల 25వ తేదీన మోటార్ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం నుండి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కోట విజయనగరం రాజుల కాలంలో ఎంతో ప్రసిద్ధి పొందిందని ఆయన తెలియజేశారు. విజయనగరం రాజులు ఆయుధ పూజ నిర్వహించే ఈ కోటను సందర్శించేందుకు వీలుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండపైనున్న కోటను సందర్శించేందుకు ట్రెక్కింగ్ కూడా చేయాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం 6:30 గంటలకు బీచ్ రోడ్ లోని యూత్ హాస్టల్స్ వద్ద మోటార్ సైకిల్ యాత్ర మొదలై తిరిగి సాయంత్రానికి నగరానికి చేరుకుంటారని ఆయన వివరించారు. ఈ మోటార్ సైకిల్ యాత్రలో పాల్గొనే వారు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రోగ్రాం డైరెక్ట్ గా జిల్లా శాఖ నిర్వాహక కార్యదర్శి షాజహాన్ ఖాదర్, సహాయ ప్రోగ్రాం డైరెక్టర్ గా పవన్ తేజ వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 94400 42366, 77993 77734, 77940 58568 నెంబర్ల కు సంప్రదించాలని ఇబ్రహీం తెలిపారు.

ఎమ్మార్వో నివేదికకే దిక్కు లేదాయే..!

(మొదటి పేజీ తరువాయి)

అధికారయంత్రాంగం ఎంతగా సహకరిస్తుందో అర్థం చేసుకోవచ్చు.చినముషిడివాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని విశాల్ మార్ట్ సమీపంలో 250గజాల ప్రభుత్వ స్థలంపై అటు రెవెన్యూ అధికారులు...ఇటు జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడుతున్న దొంగాటపై విజన్ ప్రత్యేక కథనం .....చినముషిడివాడలోని సర్వే నంబర్ 110లో అసలు సబ్ డివిజనే లేదు. అయినప్పటికీ 97వ వార్డు జనసేన పార్టీ నాయకుడు ఒకరు ఆ స్థలంపై కన్నేశారు. దీంతో అదే స్థలాన్ని సర్వే నంబర్ 110/1గా చేసేసి నకిలీ పత్రాలతో నిర్మాణాలు ప్రారంభించేశారు. ఎవరడిగినా తన వద్ద ధృవీకరణ పత్రాలున్నాయంటూ జనసేన నేత హల్ చల్ చేస్తున్నారు.దీంతో జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పెందుర్తి ఎమ్మార్వో కు ఈ సర్వే నెంబర్ ఉందా ...అది ప్రభుత్వ స్థలమా కాదా అంటూ వివరణ కోరుతూ గత ఏడాది నవంబర్ నెలలో లేఖ రాశారుదీనిపై ఈ ఏడాది జనవరి నెల పదకొండో తేదీన అప్పటి ఎమ్మార్వో శ్యాం ప్రసాద్ జీవీఎంసీ ఎనిమిదో జోన్ జోనల్ కమిషనర్ కు అది కచ్చితంగా ప్రభుత్వ స్థలమేనని పేర్కొంటూ లిఖిత పూర్వకంగా లేఖ లో సమాధానం ఇచ్చారు.చినముషిడివాడలోని సర్వే నంబర్ 110లో సుమారు పన్నెండు ఎకరాల పది సెంట్ల ప్రభుత్వ స్థలం ఉందని అందులో ఎలాంటి సబ్ డివిజనే లేదని స్పష్టంగా పేర్కొన్నారు.ఇది జరిగి నెల రోజులయ్యింది కానీ ఆ స్థలంలో నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు.అంతస్తులపై అంతస్తులు శరవేగంగా నిర్మించేస్తున్నారు.ఫిర్యాదు ఇచ్చినప్పుడు ఒక్క సలాబ్ కూడా లేని ఈ నిర్మాణం ఇప్పుడు రెండు అంతస్తులకు చేరుకొన్నదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని ఈ నిర్మాణం విచారం జరిపామని ఆదేశాలిచ్చినా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా కబ్జాదారుడికి సహకరించడం విస్మయం కలిగిస్తోంది. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేసి, సర్వే నంబర్ మార్చేసి, నకిలీ పత్రాలు సృష్టించి అక్కడ కమర్షియల్ భవనం కట్టేస్తున్నారంటే అధికారులు ఏం చేస్తున్నట్టో ఎవరికీ అర్థం కావడం లేదు.ఈ నిర్మాణాన్ని సాకుగా చూపి ఆ చుట్టూ పక్కల ప్రభుత్వస్థలాల్లో నిర్మాణాలకు అప్పుడే పలువురు సిద్ధమైపోతుండటం గమనార్హం. తక్షణమేజిల్లా కలెక్టర్ , జీవీఎంసీకమిషనర్ దీనిపై దృష్టి సారించాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు

రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ న్యాయవాదులు నిరసన

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ భూమి యాజమాన్య హక్కుల చట్టం 2022ను నిరసిస్తూ న్యాయవాదులు నిరసన ప్రదర్శన. విశాఖపట్నం, ఫిబ్రవరి 18. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్య హక్కుల చట్టం-2022 తీసుకురావడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు ఆదివారం ఉదయం బీచ్ రోడ్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఆర్కే బీచ్ నుండి వైఎంసిఏ వరకు ఈ నిరసన ప్రదర్శన కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ న్యాయవాదులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా విశాఖపట్నం బార్ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్, సీనియర్ న్యాయవాది బెవర సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి యాజమాన్య హక్కుల చట్టం- 2022 తీసుకొచ్చిందని తెలిపారు.ఈ చట్టం ప్రకారం రెవిన్యూ మరియు ప్రత్యేక అధికారులు స్థిరాస్తులకు సంబంధించిన కేసులు పరిష్కారం చేస్తారని దీనిపైన టైటిల్ అథారిటీ, అప్పిలెట్ అథారిటీ ఉంటుందని అప్పటికి న్యాయం జరగకపోతే హైకోర్టు వారికి రివిజన్ పవర్ ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సివిల్ కోర్టుల్లో సిరాస్తుల కేసులు పరిష్క రించే అవకాశం లేదని ఈ నేపథ్యంలో ఆస్తి తాకట్టు పెట్టాలన్న, అమ్మాలన్న, గిఫ్ట్ రాయాలన్న టైటిల్ రిజిస్టర్ అథారిటీ అనుమతి ఉండాలని,దేశంలో అత్యున్నత న్యాయస్థానాలు చెప్పిన తీర్పులను కూడా ఈ టైటిల్ రిజిస్టర్ అధికారి ధ్రువీకరించాల్సి ఉంటుందని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. న్యాయ వ్యవస్థ పై ఇది ఒక రకమైన దాడని రాష్ట్రంలో సుమారు 66శాతం కేసులు స్థిరాస్తులకు సంబంధించినవి మాత్రమేనని చెప్పారు.ఈ చట్టంపై పరిజ్ఞానం లేని రెవెన్యూ లేదా ప్రత్యేక అధికారులుప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు.ఈ చట్టం రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు క గత 68రోజులుగా కోర్టులను బహిష్కరించినట్లు తెలిపారు.ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ -2022ను రద్దు చేసే వరకు సమ్మె, నిరసనలు కొనసాగుతాయని బెవర సత్యనారాయణ తెలిపారు.ఈ నిరసన ప్రదర్శనలో విశాఖపట్నం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పైల శ్రీనివాసరావు మరియు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శిలాఫలకానికే పరిమితమైన అయినాడు రేవిడి రోడ్డు అభివృద్ధి

- శంఖుస్థాపన చేసి రెండేళ్లు పూర్తియిన ప్రారంభం కాని రోడ్డు పనులు

- అవస్థలు పడుతున్న ప్రయాణికులు

పద్మనాభం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మండలంలో రేవిడి గ్రామం నుండి అయినాడ గ్రామం వరకు ఉన్న రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులు శిలాఫలకానికే పరిమిత మయ్యాయి. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తియిన ప్పటికీ ఈ రోడ్డును అభివృద్ధి చేయలేకపోయిందని ప్రతి పక్షనేతలు తీవ్రంగా విమ ర్శిస్తున్నారు. దీంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. అయితే రేవిడి గ్రామ జంక్షను నుండి కోరాడ, మజ్జిపేట, బి.తాళ్లవలస,గ్రామాల గుండా అయి నాడ గ్రామ జంక్షను వరకు ఉన్న సుమారు 12 కిలోమీటర్ల పొడవు గల

ఈ రోడ్డు అభివృద్ధిక, విస్తరణకు 2022 ఫిబ్రవరి 12 వతదిన భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు సి.ఆర్.ఎఫ్.నిధులు పదహారు కోట్ల రూపాయలతో రేవిడి గ్రామం వద్ద శం

కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు ని ప్రతిష్టించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 2024 ఫిబ్రవరి 20వ తేదీ భీష్మ ఏకాదశి రోజు 100 సంవత్సరములోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా ప్రతిష్ఠా శత జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అనకాపల్లి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 20 భీష్మ ఏకాదశి రోజున 108 మంది మహిళలచే 108 కలశాలతో శోభాయాత్ర తో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అనంతరం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని, అమ్మవారి ఉత్సవమూర్తి యంత్రములకు కళాశాభిషేకం, విగ్నేశ్వర పూజ, ఆవాచనం, పరిషత్, దీక్షాధారణ నివేదన, తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 21వ తేదీన నిత్య అర్చన, విశేష ఆరాధన నీరాజనా మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 22వ తేదీన నిత్యార్చన, విశేష కుంకుమ పూజ 1008 గాజులతో సహస్ర నామార్చన నీరాజన మంత్రపుష్పములు మొదలగు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 23వ తేదీ పౌర్ణమి సందర్భంగా ఉదయం ఐదున్నర

20వ తేదీ భీష్మ ఏకాదశితో మొదలు..

గంటలకు నగర సంకీర్తన, గోపూజ, అమ్మవారికి అభిషేకం, నవకలశ స్నపనము, హోమ కార్యక్రమము, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, ప్రవచనములు మొదలగు కార్యక్రమాలు నిరహిస్తామన్నారు. ఈ సంవత్సర కాలం పాటు ప్రతి పౌర్ణమి నాడు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలునిరహిస్తామని, గడచిన ఏడాది కాలంలో 52 ఆదివారాలు సూర్య నమస్కారాలు జర ఆలయ నిర్వహించారు. ఈ కార్యక్రమాలు రేజేటి రామాచార్యులు ఆధ్వర్యంలో జరుతాయని, ప్రతిష్ఠా శత జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు తెలియజేశారు. అనకాపల్లి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మించి 100 సంవత్సరాలలోకి అడుగు పెట్టిన సందర్భంగా 100 కేజీలతో అమ్మవారికి వెండి రథం ప్రాజెక్ట్ ఛైర్మన్ అర్రేపు కామేష్ అధ్యక్షతన తయారు చేసి అమ్మవారి జన్మదినానికి అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. అదేవిధంగా అనకాపల్లి చిన్న వీధిలో ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన సంఘం నుదురుపాటి వరహాలు కళ్యాణమండపం పునః నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం విధ్యా వేతనం కింద సుమారు రెండు లక్షల రూపాయలతో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రాంగణంలో అన్నదానము జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వర్ రావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు, ప్రతిష్ఠా జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డా. గ్రంధి శేషు కుమార్, నుదురుపాటి తాతాజీ, గ్రంధి మాణిక్యం, తమ్మిన రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు

కామ్రేడ్ దివంగత కోడిగంటి గోవిందరావుకు ఘన నివాళి

అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ దివంగత కోడిగంటి గోవిందరావుకు పార్టీ శ్రేణులు ఆదివారం ఘన నివాళులర్పించారు. గోవిందరావు 10వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి నెహ్రూచౌక్ లో గల ఆయన విగ్రహానికి పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, , సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిలు రాజాన దొరబాబు, మాకిరెడ్డి రామునాయుడు, పార్టీ సీనియర్ నాయకులు రావు జగ్గారావు, మేక సత్యనారాయణలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భూ యాజమాన్య హక్కుల చట్టం- పూర్వాపరాలు- పరిణామాలు జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ డాక్టర్.చెలికాని క్రిష్ణ మోహన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూహక్కుల యాజమాన్య చట్టం వల్ల స్వంత భూమి కలిగిన ప్రతి వ్యక్తి గానీ, రైతు గానీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని అలాంటిది మనరాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయడం వెనుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కేసులకు భయపడి రాష్ట్ర ప్రజల యొక్క ఆత్మ గౌరవం కేంద్రంలో తాకట్టు పెట్టినట్లే అని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోరుబిల్లి శంకర్రావు, రెడ్డి పల్లి అప్పలరాజు, వెలుగుల అర్జునరావు, వియ్యపు రాజు, వేముల కన్నబాబు, కోరిబిల్లి శంకర్రావు, గొర్లె దేముడుబాబు, నరాల శెట్టి సత్యనారాయణ, విత్తనాల పోతురాజు, జిల్లా నుండి గోవిందరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ముమ్మరంగా వరి ఉభాలు

తోటపల్లి కాలువద్వారా నీరువిడుదలతో ముమ్మరం గావరిఉబాలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి18, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రస్తుత రభీ సీజన్ కు సంబంధించి ముమ్మరంగా రైతులు వరి ఉభాలు చేపడుతున్నా రు.గడిచిన కొద్దిరోజుల క్రితం తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువతో పాటు పాతరెగ్యు లేటర్ పరిధిలోని కుడి, కాలు వల ద్వారా ఈఏదాది రబీ సీజన్ కుసంబంధించి ఇరిగేషన్ అధికారులు సాగునీరు విడు దల చేయడంతో వరిఉబాలు చేపట్టేందుకు రైతులు దమ్ములు ప్రారంభించారు.దమ్ములు చేపట్టిన రెండు మూడు రోజులు అనంతరం వరి ఉభాలు చేపట్ట నున్నామని అన్నదాతలు అంటున్నారు. ప్రస్తుతం ట్రాక్టర్లతో ఆయా గ్రామాల్లో ముమ్మరంగా దమ్ము లు చేపడుతున్నారు. ఈమేరకు మండల పరిధిలోని రావుపల్లి, కొత్తపల్లి, కొత్తూరు, శివ్వాము, చిలకా,కారి వలస,దత్తివలస, నాగూరు, తదితర గ్రామాల్లో ప్రస్తుతం ముమ్మరంగా వరి ఉభాలు చేపడుతున్నారు. అదేవిధంగా విద్యుత్ బోరు బావులు సహాయంతో వ్యవ సాయం చేస్తున్న పలువురు రైతులు వరి పంటలు పండి స్తున్నారు. మరి కొంత మంది రైతులు వేసవి నువ్వులు పంటను వేశారు.

విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ

దుంబ్రిగుడ, ఫిబ్రవరి 18, మేజర్న్యూస్:- నా ఉద్యోగం నాది, నా విధి నిర్వహణ నేనే చేసుకుంటాను,నాకు ఇంకా ఎవరితో సంబంధం లేదు అన్నట్లుగా ఉంటాను అనే స్వార్థమైన ఈరోజుల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల హెచ్ డబ్ల్యు ఓ రవి తన కళాశాలలో చదువుతున్న తోటి నిరుపేద గిరి విద్యార్థులకు తన వంతు ఎంతో కొంత సేవలందించాలన్న ఉద్దేశంతో ఆయన ఆ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేశారు .ఆ కళాశాల చదువుతున్న సుమారు 221 మంది విద్యార్థులకు ఆదివారం పంపిణి చేశారు. ఈ ఒక్క ఏడాదిలోనే కాకుండా ప్రతి ఏడాది ఆయన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తుంటారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం రిలీవ్ అయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఏ విధంగా వెళ్లాలి అనే దానిపై సలహా సూచనలు ఇవ్వడంతో పాటు వివిధ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికి సలహాలు ఇస్తూ వారికి ఆర్థికంగా కూడా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఎవరి స్వార్థ ప్రయోజనాలు వారు కోరుకునే ఈ రోజుల్లో ఇటువంటి హెచ్ డబ్ల్యు ఓ విద్యార్థులకు ఆర్థికంతో పాటు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కళాశాల విద్యార్థులకు హెచ్ డబ్ల్యు అందిస్తున్న సేవలను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు. అభినందిస్తున్నారు.

లోకేష్ శంఖారావం విజయవంతం చేయండి

దేవరాపల్లి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ : ఈనెల 20న మాడుగుల ఘాట్ రోడ్డులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభను విజయ వంతం చేయాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ కోరారు . మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కె. కోటపాడు మండలం గుండుపాలెంలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు తలపెట్టిన రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధంగా ఈనెల 20న మాడుగులలో ఉదయం 10 గంటలకు జరిగే జయహో శంఖారావాన్ని విజయవంతం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి,జనసేన పార్టీ శ్రేణులు తరలిరావాలని సూర్యనారాయణ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

దేవరాపల్లి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ : మండల కేంద్రం దేవరాపల్లిలోని నాలుగు రోడ్లు కుడలి వద్ద అభయాంజనేయ స్వామి 36 అడుగుల భారీ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు జరుగు శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొనాలని రాజేశ్వరి భాస్కరరావు కోరారు. అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి అవసరమైన స్థల పరిసరాలను ఆదివారం డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పరిశీలించారు. గ్రామంలో భారీ విగ్రహ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, వరదపు రెడ్డి సింహాచలం నాయుడు, మొల్లి కృష్ణమూర్తి, వాలేటి నాగరాజు, సబ్బవరపు మాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవి తీర్థ పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్న్యూస్ : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామంలో ఉమామహేశ్వరి దేవి తీర్థ కల్యాణ మహోత్సవాలు ఈనెల 20 నుంచి 25 ఆదివారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించారు. ఈ మహోత్సవాల గోడపత్రికను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 20న మంగళవారం ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ద్వజారోహణ అనంతరం రాత్రి 7:30 గంటలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు, అదే విధంగా పాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ వారు ఈ సందర్భంగా తెలిపారు. మహోత్సవానికి వచ్చిన భక్తులకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం బూడి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు, వరదపురెడ్డి సింహాచలం నాయుడు, గండిపడాల అప్పలరాజు, గుండు రాంబాబు, మొల్లి కృష్ణమూర్తి వాలేటి నాగరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు,సబ్బవరపు మాలిబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

దేవి తీర్థ పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ : మండల కేంద్రం దేవరాపల్లి గ్రామంలో ఉమామహేశ్వరి దేవి తీర్థ కల్యాణ మహోత్సవాలు ఈనెల 20 నుంచి 25 ఆదివారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించారు. ఈ మహోత్సవాల గోడపత్రికను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ నెల 20న మంగళవారం ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ద్వజారోహణ అనంతరం రాత్రి 7:30 గంటలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవం జరగనున్నట్లు, అదే విధంగా పాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ వారు ఈ సందర్భంగా తెలిపారు. మహోత్సవానికి వచ్చిన భక్తులకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం బూడి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు,

వరదపురెడ్డి సింహాచలం నాయుడు, గండిపడాల అప్పలరాజు, గుండు రాంబాబు, మొల్లి కృష్ణమూర్తి వాలేటి నాగరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు,సబ్బవరపు మాలిబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకోట పంచాయతీ అవకతవకలపై బహిరంగ చర్చకు సిద్ధమా?

టీడీపీ వర్గీయులు డిమాండ్

రావికమతం ఫిబ్రవరి18 మేజర్ న్యూస్: మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోటలో నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ యార్డ్ దుకాణాలు అధికార పార్టీ వారికి కట్టబెట్టడం తో పాటు పలు అవకతలకు పాల్పడుతున్నారని టిడిపి నాయకులు కోట సత్యనారాయణ తదితరులు ఆరోపించారు ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ . మార్కెట్ యార్డు నిర్మాణంలో ప్రణాళిక, పద్ధతి లేదన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలకు పంచాయతీ తీర్మానం లేదని తెలుస్తుందన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా అధికార పార్టీ నాయకులకు అద్దెకు షాపులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అవకతవకలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరేరు.. జగనన్న ఇల్లు నిర్మిస్తామని లబ్ధిదారులు నుంచి 25 వేల రూపాయలు వసూలు చేసి మొఖం చాటేస్తున్నారని ఆరోపించారు. త్రాగునీటికి గ్రామస్థులు కటకట లాడుతున్నారని., కనీసం మురుగు కాలువలు పూడిక తీయలేని దుస్థితి లో గ్రామపంచాయతీ ఉందన్నారు.. రోడ్లు వెడల్పు పేరుతో ప్రణాళిక లేకుండా అమాయకుల షాపులను, ఇల్లు కూలగొట్టడం లో పంచాయతీ కీలక పాత్ర పోషించిదన్నారు ఈ అవకతవ కలపై మేము చర్చకు సిద్ధమని స్థలము,సమయం పంచాయతీ పాలకవర్గం నిర్ణయిస్తే అక్కడికి రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని టిడిపి వర్గీయులు పత్రిక ముఖంగా ప్రకటించారు. . ఈ కార్యక్రమంలో గట్రెడ్డిశ్రీనివాసరావు, కంచుమూర్తి శ్రీనివాసరావు దుప్పట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నా

విజయసాయి రెడ్డికి చిన్న శ్రీను సోల్జర్స్ తరపున శుభాకాంక్షలు తెలిపిన సిరిసహస్ర

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్న్యూస్ :సంసద్ రత్న అవార్డు పొందిన రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి కి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర ఆదివారం అభినందనలు తెలిపారు.సిరి సహస్ర తండ్రి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తో కలిసి విజయసాయిరెడ్డికి అభినందనలు తెలిపారు. భవంతుని దయతో ఇటువంటి అవార్డులు ఎన్నెన్నో పొందాలని , అమ్మవారి దయతో మీరు ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరు కోవాలని కోరారు. మీకు నా మీద ఉన్న అభిమానం ఎల్లవేళలా ఇలానేఉండాలని కోరారు

ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు పురస్కారాలు ఇవ్వడం ఆనందదాయకం

పాడేరు:ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ :పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వినూత్న ఆలోచనలకు నాంది పలికి గడప వద్దకే పాలన అందాలని గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం జగన్మోహన్ రెడ్డి ద్వారా సాధ్యమయ్యిందని చెప్పడంలో అతిశయోక్తి లేదని గ్రామ వాలంటీర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సురేష్ బాబు, జిల్లా అధ్యక్షులురాంబాబు,తెలిపారుపేదలకు సంక్షేమ పథకాలను అందించడంలో వాలంటీర్స్ పాత్ర కీలకమని అవినీతికి తావు లేకుండా పాలన జరుగుతుందని అన్నారు.విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తూ పేదల పక్షాన నిలబడి సేవా భావం కలిగిన వ్యక్తులు వాలంటీర్లు అని కొనియాడారు.నిష్పక్షపాతంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి మూడు రకాల సేవా పురస్కారాలు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర, తో పాటు నగదు ప్రోత్సాహకం ఇవ్వడం వల్ల మరింత ఉత్సాహవంతంగా పనిచేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో వాలెంటర్ వ్యవస్థ చిత్తశుద్ధితో సేవలందిస్తుందని అన్నారు

47 మందికి కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

లక్కవరపుకోట,ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విక్టరీ షుటోకాన్ కరాటే అసోసియేషన్ డు ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సీనియర్ శిక్షకులు రాజు మాస్టర్ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో వివిధ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 47 మంది విద్యార్థిని విద్యార్థులు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలో పాల్గొన్నారు. వీరిలో 39 మందికి పసుపు రంగు బెల్టులు సాధించుకోగా ఆరెంజ్ బెల్టు నలుగురు , గ్రీన్ బెల్ట్ ఇద్దరు గెలుపొందారు. పద్మనాభ మండలం కొత్త కొవ్వాడలో ఉన్న సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5 , 6 తరగతులు చదువుతున్న జశ్విత, లోసికలు బ్రౌన్ బెల్ట్ లు సంపాదించారు. స్వామివివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు లక్కవరపుకోట హెడ్ కానిస్టేబుల్ పాపారావు , ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సంగం హారిక ధ్రువీకరణ పత్రాలు బహుకరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఆశ్రమ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్..

పాడేరు,ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో అనంతగిరి,ముంచింగిపుట్టు,పాడేరు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్థానిక జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని తెలిసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ శనివారం రాత్రి ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై అరతీసి ఆశ్రమ విద్యార్థులకు ప్రత్యేక వార్డు కేటాయించాలని విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి సూపరిండెంట్ కు సూచించారు.ఇన్రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు అనారోగ్య బారిన పడితే ప్రధానోపాధ్యాయులు,డిప్యూటీ వార్డులు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.ఆస్పత్రిలో అన్ని వార్డులు వినియోగించేలా

చర్యలు చేపట్టాలని సూపరిండెంట్ కు ఆదేశించారు.వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న వైద్య పరికరాలను వినియోగించాలని సూచించారు.సిబ్బంది కొరత పై తమ ద్వారా వైద్య కమిషనర్ కు లేఖ రాసి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ముగ్గురు పాఠశాల విద్యార్థులకు చికిత్స అందించగా ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్ కి తరలిస్తున్నామని అన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వసతి గృహాలలో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఉపాధ్యాయులు విద్యతోపాటు విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి సాధించాలని తెలిపారు.విద్యార్థుల వరుస మరణాలను అరికట్టేందుకు పాఠశాల నిర్వహకులు బాధ్యత వహించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఎటువంటి అనారోగ్యం సంభవించిన తమ దృష్టికి తీసుకువచ్చి వైద్య సేవలు మెరుగుగా అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆయనతోపాటు డిడి కొండలరావు, ఏ టీ డబ్ల్యు లు రజిని, వెంకటరమణ పాల్గొన్నారు

లోకేష్ నుకలిసిన తెలుగుయువత అధ్యక్షులు జగదీష్

పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలి తెలుగుయువత అధ్యక్షులు జగదీష్ కు సూచించిన లోకేష్

గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్: కురుపాం నియోజకవర్గ పరిధిలోని ఎర్రన్నగుడి వద్ద ఇటీవల జరిగిన శంఖారావం కార్యక్రమంలో భాగముగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నేత నారా లోకేష్ ను మండల తెలుగు యువత అధ్యక్షులు బొత్స జగదీష్ కలిశారు. ఈసందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై లోకేష్ తో చర్చించారు. త్వరలోనే జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం ఖాయమని ఈ సందర్భంగా లోకేష్ కు తెలియ జేశారు. మండలంలో పార్టీ కార్య క్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నారా లోకేష్ తెలుగు యువత అధ్యక్షులు జగదీష్ కు సూచించారు

అభ్యుదయలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

బొబ్బిలి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అభ్యుదయ ఫౌండేషన్ మరియు అభ్యుదయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఆదివారం చేపట్టినటువంటి ఈ కార్యక్రమం లో 100 కి పైగా ఒపి కి హాజరయ్యారు.వారిలో 45 మందికి శస్త్ర చికిత్స కు ఎంపిక అయ్యారు.ఈ 45 మందిని ఈరోజు శంకర్ ఫౌండేషన్ వారి వాహనం లో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి రేపు పరీక్షలు నిర్వహించారు.అనంతరం మంగళవారం శస్త్ర చికిత్స నిర్వహించి తదనంతరం గౌడ వీధి లో ఉన్న అభ్యుదయ హై స్కూల్ కు చేరుస్తారు. వీరికి ఉచితంగా మందులు ,శస్త్ర చికిత్స అనంతరం 5, 25 రోజుల తరువాత జరపాల్సిన పరీక్షలు కూడా అభ్యుదయ స్కూల్ వద్దనే శంకర్ ఫౌండేషన్ వైద్యులు వచ్చి నిర్వహిస్తారు.అవసరమైన వారికి కళ్లద్దాలు కూడా ఉచితంగా ఇస్తారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రాపు కూర్మినాయుడు (నాని) కరస్పాండెంట్, అభ్యుదయ విద్యా సంస్థలు డా.చింతా శారద,ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ , అభ్యుదయ ఫౌండేషన్, ప్రిన్సిపల్ అభ్యుదయ విద్యా సంస్థలు, డబ్ల్యూ హెచ్ ఆర్ సి సౌత్ ఇండియా మహిళ అధ్యక్షురాలు,సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు

యస్ వై వి సాయి కుమార్, జి.సాయి కుమార్, యం.సాయి రేవంత్, యం.అభిహాసన తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గిరిజనులకు అండ దండ ఇస్తుంది

- సూపర్ సిక్స్ కార్యక్రమంతో కుటుంబాలకు ఆర్థికలబ్ది
- కురుపాం ఇంచార్జ్ తోయక జగదీశ్వరి

పార్వతీపురం,, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి నేటి ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరే విధంగా పాలన సాగించారని రాష్ట్ర పురోగతికి ఆర్థిక అభివృద్ధికి ఎన్నో విలువైన కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకువచ్చారని దేశ చరిత్ర పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని ఉన్నత స్థానంలో ఉంచేందుకు కృషి చేశారని అన్నారు. దురదృష్టవశాత్తు అనంతరం వచ్చిన ఎన్నికల్లో సైకో జగన్ సీఎంగా వచ్చి రాష్ట్రాన్ని ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేశారని అన్ని రంగాలలో అన్ని వర్గాల ప్రజలలో వెనుకడుగు వేసే విధంగా పాలన సాగించారని వైకాపా పాలనలో కక్ష సాధింపు చర్యలు నిరంకుశ విధానాలు ప్రజా వ్యతిరేక పాలను తప్పితే అభివృద్ధి అనే పదం కానరాకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా గిరిజనులకు కేటాయించిన అరకొర సబ్ ప్లాన్ నిధులు సైతం పక్కతో పట్టించి అన్యాయం చేశారని గిరిజన గ్రామాల్లో కనీస వసతులు కల్పించలేని దురదృష్టకర పరిస్థితులు తలెత్తేయని ఆక్షేపించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలంతా మద్దతు పలకాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు పార్టీ పరంగా ప్రభుత్వం నుండి చేయాల్సిన మేనిఫెస్టోను స్పష్టంగా ప్రకటించారని అందులో భాగంగా ప్రతి కుటుంబానికి ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణానికి ప్రతి రైతుకు ఏడాదికి 20,000 వ్యవసాయ సహకారం అందిస్తారని వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ



చేస్తామని ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ చేపట్టినట్లు అంతవరకు ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఆర్థిక సహకారం అందించనున్నట్లు 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు ఇలా ప్రతి కుటుంబానికి ఏడాదికి దాదాపుగా లక్ష పైబడి ఆర్థిక సహకారం తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంటింటా కుటుంబాలతో పరిచయం చేసుకొని తెదేపా మేనిఫెస్టోను ప్రకటిస్తూ కార్యాచరణ భరోసా దేమాను ప్రజల్లో కల్పించే ప్రయత్నం స్పష్టంగా చేశారు. ప్రజల నుండి తెదేపా వర్గాలకు మద్దతు తెలపడం పెద్ద ఎత్తున గ్రామాల్లో నాయకులకు ఆశీర్వాదాలు హారతులతో స్వాగతం పలకడం టిడిపి శ్రేణులను సంతృప్తిని ఇచ్చింది. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కొండయ్య యూనిట్ ఇంచార్జ్ నాగేశ్వరరావు తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి మాజీ ఎంపీపీ కడాయి వెంకటరమణ మల్లేశ్వరరావు బాలరాజు పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెదేపా తోనే సాధ్యం

- సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల

పార్వతీపురం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోనే పేద బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలు నెరవేరడంతో పాటు వారి ఆత్మ అభిమానం సుస్థిరంగా ఉంటుందని అన్ని రంగాలలో రాష్ట్రం పురోగతి సాధిం చాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మరో మారు అధికారం లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పార్వతిపురం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని ఐదవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైర్ పర్సన్ ద్వారపు రెడ్డి శ్రీదేవితో కలిసి చేపట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అమలు చేయనున్న సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి కుటుంబాలకు వివరించారు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తద్వారా నిరుద్యోగ యు వతకి ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా పరిస్థితులు నెలకొంటా యని అలాగే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యో గాలు ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తామని అంతవరకు నిరుద్యోగ భృతి కింద ప్రతినెల 3 వేల రూపాయలు వారి వారి ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు సాగు కష్టాన్ని తీర్చే విధంగా ఏడాదికి 20 వేల రూపాయలు సాగు సాయం అందిస్తామని 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సహకారం చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలతో మమేకమవుతూ ప్రస్తుతం పెరిగిన విద్యుత్ చార్జీలు ఆర్టీసీ బస్సుల చార్జీలను అడిగి వారి అభిప్రాయాలను

అధికార పార్టీ పట్ల ఉన్న యావగిం పును మరో మారు బహిరంగత్వం అయ్యేవిధంగా ముందుకు వెళ్లారు. జగన్ పాల నలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటే ఏమి కేవలం ఆ పార్టీకి చెంది న నాయకుల మాత్రమే ఆర్థిక లబ్ధి చేకూరిందని సామాన్యుల నటి విరిచే విధంగా అన్ని విధాల ఆర్థిక భారాన్ని మోపారు అని అనవసర చెత్త పనులు విధించి పేదల కుటుంబాలతో ఆడుకుంటు న్నారని ఇంటి పన్ను ఆస్తి పన్ను ఇలా ప్రతి చోటా జగన్ ప్రభుత్వంలో కుటుంబా లపై ఆర్థిక భారాన్ని మోపారని గుర్తు చేశారు. రామన్న రాజ్యం రావాలంటే రాబో యే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని చం ద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుండ్రెడ్డి రవికుమార్ నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు కోలామధు పెంకి వాసు గంట శ్రీనివాసరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మా టిడిపి అభ్యర్థి ఎవరు?

గొండు !, గుండా ! అయోమయంలో శ్రేణులు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్న వేళ శ్రీకాకుళం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఎవరా అని కార్యకర్తలు నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ ఉత్కంఠకు అధిష్టానం కొద్ది రోజుల్లో తెర తీయవలసిన పరిస్థితి ఏర్పడింది. తెలుగుదేశం శ్రేణిలో నిస్తేజం ఆవరించక ముందే శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిని ఖరారు చేయాలని తెలుగు దేశం కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.శ్రీకాకుళం నియోజకవర్గంలో యువ నాయకులు గొండు శంకర్ పేరుబాహాటంగా వినిపిస్తుంది.తెలుగుదేశం శ్రేణులక ష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరినీ ఆకట్టుకుంటూముందుకు సాగిపోతున్నా రు. దీర్ఘకాలం రాజకీయ చరిత్ర కలిగినగుండ అప్పలసూర్య నారాయణ శాసనసభ్యునిగా మంత్రిగా పనిచేసే కుటుంబ నేపథ్యం కలిగిన ఆయన సతీమణి గుండ లక్ష్మీదేవి 2014 ఎన్నికలలో శాసనసభ్యులుగా ఎన్నికై 2019 ఎన్నికల్లో ఓటమిని చవి చూశారు. 2019 నుంచి కార్యకర్తల్లోతెలుగుదేశం శ్రేణులనునిస్తేజం ఆవరించి ఉంది.వైసీపీ తరఫునరాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పోటీ చేస్తారని ఆయనను ఆర్థికంగా సామాజికంగా ఎదుర్కోవాలంటే బలమైన నాయకుడిని రంగంలోకి దింపాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు కనిపిస్తుంది. ఏది ఏమైనా నియోజకవర్గంలో ఉన్న నాయకులు మనస్పర్థలు పక్కనపెట్టి గుండా, గొండు వర్గాలుఏకమైతే విజయం నల్లేరు మీద నడకే అని విశ్లేషకుల అభిప్రాయం. 2019 ఎన్నికలలో ధర్మాన ప్రసాదరావుకు మూడు వేల మెజారిటీ మాత్రమే రావడం ప్రస్తుతం ప్రభుత్వ మీద ఉన్న వ్యతిరేకత, దృశ్య ఇరువర్గ నాయకులు ఏకతాటి పైకి వచ్చి కథనరంగంలోకి దూకితే విజయం వరిస్తుంది. లోకేష్ పర్యటనతో అభ్యర్థత్వంపై ఒక స్పష్టత వస్తుందని భావించిన స్పష్టత రాలేదు గాని సందిగ్ధత ఇంకా కొనసాగుతుంది. ఇరు వర్గాల నేతలను స్టేజ్ మీదకు పిలవడం, శంకర్‌తో గుసగుసలు శ్రేణుల్లో అనుమానం తలెత్తింది. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అధికారికంగా అభ్యర్థిని ప్రకటిస్తే గెలుపు కోసం ప్రయత్నాలు మొదలు పెడతారని, ఆలస్యం అయ్యేకొద్దీ అమృతం విషంగా మారిపోయే పరిస్థితి ఏర్పడవచ్చు అని నాయకులకు అభిప్రాయం.

అన్ని దానాల్లోను అన్నదానం గొప్పది

305 వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పదని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తా మని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు,ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువనాయకులు, ఉమ్మడి శ్రీకా కుళం జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ ఆదివారం 305 వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 305 వ, రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పల్చోట పేదలకు నిరాశ్రయులకు భోజనాలను అందజేశా రు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబా

బునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూ లమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావ సరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 536 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో రఫీ గారు,చిడి బాలు, రమణ, మోహన్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి కోటలో మ్యూజియంను సందర్శించిన
మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సతీమణి

బొబ్బిలి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: బొబ్బిలి కోట లో మ్యూజియం ను ఆదివారం మన భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి మరియు పద్మ విభూషణ్ గ్రహీత డాక్టర్ వెంకయ్య నాయుడు గారి సతీమని శ్రీమతి ఉష సందర్శించారు.ఈ మేరకు బొబ్బిలి కు విచ్చేసి బొబ్బిలిలో ఉన్నటువంటి చారిత్రక కట్టడాలు అయినటువంటి గెస్ట్ హౌస్ మరియు బొబ్బిలి రాజుల కోటలో ఉన్నటువంటి పరివారం యొక్క ఫ్యామిలీ మ్యూజియంను సందర్శించి బొబ్బిలి చరిత్ర గురించి బొబ్బిలి యువరాజు అయినటువంటి శ్రీ బేబినాయన ని అడిగి తెలుసుకున్నారు.

అబాకష్‌లో విజ్ఞాన్ విద్యార్థులు విజ్ఞానం

నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: విశ్వం ఎడ్యుటెక్ అండ్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ కాంపిటేటివ్ పరీక్షలో నరసన్నపేట విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థులు తమ విజ్ఞాన సత్తా చాటారు. జూనియర్ విభాగం లో రెండవ తరగతి చదువుతున్న టి జ్యోత్స్న, 5వ తరగతి చదువుతున్న ఎల్. ధనరాజ్ మొదటి స్థానాన్ని సంపాదించారని, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్య లు కలివరపు రామకృష్ణ,ఇప్పిలి రవికుమార్, బాడన నారాయణరావు, పంగ సత్యం తెలియజేశారు. అబాకస్ ద్వారా విద్యార్థుల్లో చురుకుదనం పెరిగే జ్ఞాపకశక్తి పెరు గుతుందని యాజమాన్య కమిటీ సభ్యులు అన్నారు. వీరికి విశ్వం ఎడ్యుటెక్ అండ్ స్కూల్ ల్యాబ్ సంస్థ ప్రతినిధులు మెమెంటో, ప్రశంసా పత్రం అందజేశారు.వీరు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని విజ్ఞాన విద్యానికేతన్ యాజమాన్యం తెలియజేశారు.

శిరిడీ సాయి రాం ధ్యాన
మందిరంలో అర్ధ ఏకాహం

నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణం (నాయి నగరం) కలివరం పేట శ్రీ శిరిడి సాయిరాం ధ్యాన మందిరంలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు అర్ధ ఏకాహం (సాయిభజన) నిర్వహించారు. శ్రీ సాయి మందిర్ కమిటీ పొట్నూరు నీలం, తంగుడు షణ్ముఖరావు, వైశ్యరాజు సత్యా నంద రాజు, భజన కమిటీ అంపలాం వసంత కుమార్, నాగేంద్ర, కొంజేటి పాపా రావు, ఆధ్వర్యంలో భక్తులు భజన మండలి వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు షిరిడి సాయిరాంధ్యాన మందిరం ఆలయ కమిటీ ప్రతినిధులు తెలియజేశారు.

ఉదండ్రావు రమణబాబుకు
మహతి సాహితీ చక్రవర్తి బిరుదు

నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: మహతీ సాహితీ కవిసంగమం కరీంనగర్ వారి వందకవితల పండగ లో మాతృ భాషా దినోత్సవ కవిసమ్మే ళనంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినం దుకు నరసన్నపేటకు చెందిన కవి, రచయిత ఉదండ్రావు రమణబాబుకు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కా ర్యక్రమంలో మహతీ సాహితీ చక్రవర్తి బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో సాహితీప్రి యలు పాల్గొన్నారు. రమణ బాబుకు సంస్థ అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య, ఉపాధ్యక్షులు వి.టి.ఆర్ మోహనరావు, ప్రధాన కార్యదర్శి పొర్ల వేణుగోపాలరావు సంస్థ సభ్యులు అభినందించారు.

ఉచిత వైద్య శిశిబిరానికి విశేష స్పందన

ఆమదాలవలస, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: ఆమదాలవలసలో పట్టణంలో పాత్రికేయ మిత్రులు ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఐకాన్ హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పేడా పేడాడ పూర్ణారావు. ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు కార్యదర్శి డి.శ్రీనివాసరావు తెలిపారు ఐకాన హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మేనేజింగ్ డైరెక్టర్. డాక్టర్ సిపాన .హేమమోహన్ సమీక్షంలో నిర్వచించిన ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 250 రోగులకు ఉచిత వైద్య పరీక్షలు. మందులు పంపిణీ చేయడం జరిగినది వీరిలో సుమారు 50 మందికి అత్యవసర చికిత్స కొరకు రాగోలు జేమ్స్ హాస్పిటల్ రిఫర్ చేసినట్లు ఐకాన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీపాన హేమ మోహన్. తెలియజేశారు. కార్డియాలజిస్ట్ వైద్య నిపుణులు. బరాటం . సాయి తేజ, నరాల స్పెషలిస్ట్ డాక్టర్ 'దీప్తి సింగ్. గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత దేవి,కమిటీ వైద్య నిపుణులు మహమ్మద్ హర్షిత్ఎముకల ప్లస్ లిస్ట్ డాక్టర్. శ్వేతా భవాని. రాగులు జిమ్స్ హాస్పిటల్. మార్కెటింగ్ మేనేజర్ పి. రాజేష్. పి ఆర్ ఓ త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ
గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి
ఎమ్మెల్యే శంబంగి

బాడంగి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికలు మరో 2 నెలల్లో జరగనున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,వైస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం బాడంగి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ భవనాన్ని ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ళ పాలనలోకుల, మత, పార్టీలకతీతంగా అవినీతి లేని పాలనను ప్రజలకు అందిం చారని తెలిపారు. పేదల ఆర్థిక పరిస్థితి సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో మెరుగుపడిందని,పేదల సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలిచి మళ్ళీ ముఖ్యమంత్రి ని చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్, ఎంపీపీ బోగి గౌరి, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు,ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు,వివిధ గ్రామ సర్పంచులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అబకాస్‌లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

నరసన్నపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: నరసన్నపేట లో విశ్వం ఎడ్యుటెక్ అండ్ స్కూల్స్ ల్యాబ్ నిర్వహించిన జిల్లా స్థాయి అభాకస్ పోటీలలో గీతాంజలి స్కూల్ నరసన్నపేట కి చెందిన విద్యార్థులు పొట్నూరు జ్యోతిప్రకాష్ (ఐదవ తరగ తి), అందవరపు హనీ (4వ తరగతి) మొదటి బహుమతులు సాధించుకున్నారు. దీనితో వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ యాజమాన్యం తెలియజే సింది. విద్యార్థుల ప్రగతికిఅబాకస్ ఎంతగానో ఉపయోగపడుతుందని, చురుకుద నాన్ని మంచి మేధాశక్తిని పెంపొందించుతుందని గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు శివప్రసాదరావు అన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

పలాస, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: వజ్రపుకొత్తూరు మండలం కిడిసింగి గ్రామంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలను, నిలువ దోపిడి లను భరించలేక, అభివృద్ధి శూన్యం అని ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస ఇంచార్జీ గౌతు శిరీష ఆధ్వర్యంలో 40కుటుంబాలు, ఇద్దరు వార్డు మెంబర్ లు రామయ్య, పాపాయ్యలు, యువకులు, మహిళలు టిడిపి లోకి చేరారు.

లోకేష్ సభ విజయవంతంతో
కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

రామభద్రపురం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్: జిల్లాలో ఇటీవల జరిగిన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంకరం సభ విజయ వంతం కావడంతో టీడీపీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు మడక తిరుపతి నాయుడు అన్నారు మండల పరిధిలో బూసియా వలస గ్రామంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా యువతి ఈ సభకు అధిక సంఖ్యలో హాజరవడంతో విశేషమన్నారు జిల్లాలో అధికారి పార్టీ శాసనసభ్యులు వేస్తున్న అక్రమాలపై నారా లోకేష్ ప్రజలకు వివరించిన తో పాటు ఈ ప్రభుత్వం వ్యతిరేకతను చాటి చెప్పారు సాలూరు రాజాము విజయనగరం గజపతినగరం చీపురుపల్లి ఎస్ కోట మండలాల్లో జరిగిన సభలకు ప్రజలు స్వచ్ఛందంగా హాజరు కావడంతో విశేషం మన్నారు ప్రాణం ఎన్నికలు తెలుగుదేశం పార్టీ విజయ ఈ సభ ఎంతో పడుతుందని ఆయన అన్నారు అధికారి పార్టీ చేస్తున్న అరాచకాలు అక్రమాలపై లోకేష్ సవిరముగా ప్రజలకు వివరించారని ఆయన తెలిపారు అధికారంపార్ట్ నాయకులు ఓడిపోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సవాసురారు రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో విజయం సాధిస్తానని జోష్యం చెప్పారు.

పశువులపాక దగ్ధం పాడి గేదకు గాయాలు

రావికమతం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: మండలంలో జెడ్. బేన్నవరం పంచాయతీ కిత్తంపేటలో శనివారం రాత్రి చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పశువుల పాక పూర్తిగా దగ్ధం కాగా పాడి గేదకు తీవ్ర గాయాలయ్యాయి. తనపై ఘటన వారు పాకకు నిప్పు పెట్టారని బాధితుడు వాపోయాడు. తను లేని సమయంలో పశువుల పాక కాలడం వలన దీనిలో ఉన్న ఒక గేద తప్పించుకోగా మరొక గేదకు తీవ్ర గాయాలయ్యాయిని తెలిపారు. ఒక ఏడాదికి సరిపడా పశు గ్రాస గడ్డిమేటు పూర్తిగా కాలి బూడిద అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు బజారుకు కానరాని మోక్షం

రహదారి పైనే కూరగాయల క్రయవిక్రయాలు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పూసపాటిరేగలో రైతు బజార్ కలగానే మిగిలిపోయింది. మండలంలో ఉన్న గ్రామాలకు చెందిన రైతులంతా ప్రతిరోజు పూసపాటిరేగకు వివిధ రకాల కూరగాయలను తీసుకువచ్చి అమ్మకాలను చేపడతారు. అయితే కూరగాయలకు స్థలాభావ పరిస్థితి ఏర్పడడంతో జాతీయ రహదారి పక్కన ఉన్న పాత జాతీయ రహదారి వద్దనే కూరగాయలను విక్రయించడం పెద్ద సమస్యగా మారింది. రైతులు వరి వాణిజ్య పంటలతో పాటు కూరగాయల పంటలను కూడా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తూ వస్తున్నారు. పండించిన పంటలను ఇరుకు రహదారి పైనే అమ్మకాలు చేపట్టడం వలన పెద్ద సమస్యగా మారింది. జాతీయ రహదారి స్థలం తక్కువ కావడంతోపాటు కూరగాయల రైతులు అధిక మంది రావడంతో వీధిలేని పరిస్థితుల్లో అమ్మకాలు నష్టాలను చవి చూడాల్సి వస్తుందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా లేకపోవడంతో నష్టానికి అయినా దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటూ రైతులు వాపోతున్నారు. రైతు బజార్ ఏర్పాటు మాటలకే పరిమితం: పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడినప్పుడు నుంచి పాలకమండలి రైతు బజార్ ను ఏర్పాటు చేస్తామంటూ ప్రకటనలే తప్ప కార్యరూపం దాల్చడం లేదు. మార్కెట్ కమిటీ పలు సమావేశాల్లో రైతు బజార్ పై పలు ప్రస్తావనలు వచ్చినప్పటికీ స్థల పరిశీలన కోసం తాసిల్దార్ కార్యాలయాలు చుట్టూ తిరగడం కొన్ని రోజుల తర్వాత రైతు బజారు స్థలం కు గట్టి ప్రయత్నాలు చేయకపోవడం వలన ప్రతిసారి నీరు దారి పోతూ వస్తోంది. దీనితో రైతులకు రైతు బజార్ ఏర్పాటు కలగానే మిగిలిపోతుంది. అధికారులు ఎప్పటికైనా స్పందించి రైతు బజారు ఏర్పాటుకు స్థలాన్ని ఏర్పాటు చేసి మార్కెట్ కమిటీ నిధుల ద్వారా రైతు బజారు నిర్మాణాల చేపడితే రైతులకు మేలు చేసిన వారు అవుతారంటూ పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వైకాపా ప్రభుత్వం ఎస్టీ గిరిజనులకు నిర్లక్ష్యం చేసింది

బాడంగి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: 2019 ఎన్నికల్లో ఎస్ టి గిరిజన తెగలకు అనేక రకాల బూటకపు హామీలను ఇచ్చి గద్దనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఎస్ టి లకు ఈ ప్రభుత్వ హయాంలో ఎటువంటి న్యాయం జరగలేదని నిర్లక్ష్యం చేసిందని టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఏపీ ఏరుకుల సేవా సంఘం విజయ నగరం జిల్లా అధ్యక్షులు పాలవలస గౌరు అన్నారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగిరిజన ప్రాంతాలలో ఎస్టీ స్కీములను రుణాలు వైకాపా ప్రభుత్వంరద్దు చేసిందని. ఇప్పటికే ఎస్టీ ఎరుకల మరియు గిరిజన కులాల చేతి వృత్తులు కాలగర్భంలో కలిసిపోయాయని దీంతో పూట గడవడం చాలా కష్టమైందని ఎస్టీ గిరిజనులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం స్కీములను రద్దు చేయడం వలన ఎస్టీ కార్పొరేషన్లను రద్దుచేసి రుణాలు ఇవ్వకపోవడం వలన ఆర్థికంగా వెనుకబడి పోయారు అని ఆయన అన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో వృత్తుల పరంగా పనిముట్లు ఇచ్చేది అని సబ్సిడీ లోన్ లను ఇచ్చేది అని గిరిజనులను ఆర్థికంగా అన్ని విధాలఆదుకున్నది అని ఈ వైకాపాప్రభుత్వం నవరత్నాల పేరుతో స్కీములను రద్దు కార్పొరేషన్లను రద్దుచేసి మాలాంటి బడుగు బలహీన వర్గాల వారిని మోసం చేసిందని ఆయన విమర్శించారుఈ ప్రభుత్వం. కులవృత్తి మా జీవనాధారం మా లాంటి వారికి వృత్తిపరంగా సొసైటీల ద్వారా ఉపాధి కల్పించకుండా మోసం చేసిందని. కావున వచ్చే ఎన్నికల్లో ఈ వైసీపీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త కష్టపడి పనిచేయాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటే మన బడుగు బలహీన వర్గాల వారికి తోడుగా ఉంటూ మన కుల వృత్తుల పరంగా అన్ని వర్గాల వారిని ఆదుకుంటారు కాబట్టి వచ్చే ఎన్నికల్లో మన ఎస్టీ ఎరుకుల కులస్తులందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మన మద్దతు తెలపాలని ఆయన అన్నారు.

జిల్లా సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన అరసాడా హైస్కూల్ విద్యార్థి

వంగర, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: జిల్లా స్థాయిలో జరిగిన ఫిజికల్ టాలెంట్ టెస్టు పోటీల్లో టాప్ టెన్ లో అరసాడవిద్యార్థి టాప్ టెన్ లో నిలిచారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రం లో గురజాడ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో అరసాడ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి నవీరి దినేష్ పదివతరగతి విద్యార్థి టాప్ 10 స్థానం లో ప్రతిభ చాటారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లాలోగల వివిధ మండలాలకు చెందిన కేజీబీవీ ఏపీ రెసిడెన్షియల్ జిల్లా పరిషత్ స్కూల్ విద్యార్థులు పాల్గొన గా విజేతలగా తెలుగు మీడియం లో టాప్ 10 స్థానంలో అరసాడ జిల్లా పరిషత్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి నవిరి దినేష్ విజేతగా ఎంపికయ్యాడు. విజేతగా నిలిచిన విద్యార్థికి ఆయన తల్లిదండ్రులకి శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞాపికతో పాటు 1000 రూపాయలు నగదు బహుమతి ని నిర్వాహకులు అందజేసి సత్కారించారు .స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే.జగదీశ్వరి,తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు, మండల సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా గౌరీ నాయుడు నియామకం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గా(ఉపాధ్యక్షుడు) కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త, రచయిత డాక్టర్ కిలారి గౌరీ నాయుడు నియమితులయ్యారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాచకొండ నరసింహ శర్మ విశాఖపట్నంలో సంస్థ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాల్లో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని గుర్తించి కార్యవర్గ సభ్యులు తనను ఎన్నుకున్నట్లు గౌరీ నాయుడు విలేకరులకు తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో విశేష సేవలు అందిస్తున్న రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక కావడం పట్ల గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, సాహితీ మిత్రులు, స్నేహితులు, హర్షం వ్యక్తం చేశారు. రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులు ఎం. సింహాద్రి నాయుడు, ప్రొఫెసర్ అయ్యగారి సీతారత్నం, అప్పలరాజు, వెంకటరత్నం, గాయ త్రి, తదితరులు గౌరీ నాయుడుకి అభినందనలు తెలిపారు. సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్‌గా కూడా గౌరీ నాయుడు సేవలు అందిస్తున్నారు. విద్యార్థులలో సృజనా త్మకతను పెంపొందించే కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు గౌరీ నాయుడు తెలిపారు.

సమాజంలో విద్యార్థుల పాత్ర పై అవగాహన

అరకులోయ, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీలకు "సమాజంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ) ఆదివారం అవగాహన కల్పించింది. మానవత్వం మంట కలిసి పోతున్న నేపథ్యంలో నేటి సమాజంలో సమూలంగా మార్పు తీసుకురావాలని భావించిన మానవ హక్కుల నేర నిరోధక సంఘం (హెచ్ఆర్ఏసిఏ) మహిళా విభాగం రాష్ట్రశాఖ అధ్యక్షురాలు కమ్మిడి. కృష్ణకుమారి పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన యండపల్లి వలస ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల (ఏపీ ఆర్ జి జె సి)లో "స్టూడెంట్స్ రోల్ ఇన్ సొసైటీ" పై హెచ్ ఆర్ ఎ సి ఎ ప్రతినిధి బృంద సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఆర్ఏసిఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కమ్మిడి. కృష్ణకుమారి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో విద్యార్థినీ, విద్యార్థులు భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమాజంలో విద్యార్థులు ప్రధాన భూమిక పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు. అన్ని రంగాల్లో ముందడుగు వస్తున్న విద్యార్థులు చెడు మార్గం వైపు పయనిస్తున్న సొసైటీని మార్చేందుకు తమ వంతు కృషి చేయాలని కమ్మిడి. కృష్ణకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. విజయలక్ష్మి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రమణమ్మ, హెచ్ ఆర్ ఏ సి ఏ సభ్యురాలు కె.సింహాచలం పాల్గొన్నారు.

షిరిడిసాయి ఆలయంలో ఘనంగా సుదర్శనహోమంలు

పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన భక్తులు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో ఆదివారం సుదర్శన హోమ ములు కార్యక్రమమును ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హోమములు జరిపించుకున్నా రు. ఈమేరకుఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, తదితరపూజా కార్యక్రమాలనునిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో సుదర్శనహోమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో సుదర్శన హోమాలను నిర్వహించారు. అదే విధముగా అర్చకులు సత్తె నరసింహాచార్యులు ఆధ్వ ర్యంలో సుదర్శన హోమంలు కార్యక్రమమును నిర్వహిం చామని కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధముగా పార్వతీపురంమన్యం జిల్లా పరిధిలోని పార్వతీపురం నాగూరు తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు హోమములు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

రామభద్రపురం, ఫిబ్రవరి 2, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు ఏ ఎస్ ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో కార్లు వ్యాన్లు తనిఖీలు నిర్వహించారు గంజాయి మత్తు పదార్థాలు రవాణా జరుగుతుంది సమాచారం అందరంతో వాహనాలు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టములు పోలీసులు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నుండి వైసిపిలోకి చేరికలు

మాడుగుల, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన పార్టీ నుండి మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన కర్రి తమ్మినాయుడు, బలబోయిన అప్పారావు, కర్రి లక్ష్మిలు, ఇల్లపు గంగరాజులకు చెందిన కుటుంబాలు వైసిపిలో చేరారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వారికీ మంత్రి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు కర్రి గణేష్, నాగేశ్వరరావు, నాగరత్నం, చల్లం నాయుడు, ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

ముకుంద రెడ్డి సేవలు మరువలేనివి

ఎంఎల్సి దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: ఇటీవల మరణించిన కోటబొమ్మాళి మండలం కొత్తపేటకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రాంపాత్రుని ముకుంద రెడ్డి కుటుంభ సబ్యులను ఎంఎల్సి దువ్వాడ శ్రీనివాస్ ఆధివారం పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖుంధరెడ్డి పార్టీకి, గ్రామానికి చేసిన సేవల మరువలేనివని అనంతరం ముఖుంధరెడ్డి చిత్రపటానికి పూలమలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే ముఖుంధరెడ్డి భార్య సావిత్రి, సోదరుడు రంగారెడ్డి, కుటుంభసబ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నూక సత్య రాజు, పార్టీ నాయకులు సుంకరి జనార్దనరావు, బమ్మిడి శ్రీనివాస్, కిల్లి అజయ్, మక్క నారాయణరావు తదితరులు ఉన్నారు.

శ్రీరామ్‌పురంలో బల్లల పండుగను

ప్రారంభించిన వైస్ సర్పంచ్ రమణ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మండలం లోని శ్రీరామ్ పురం లో ఆదివారం చాకలి సామజిక వర్గీయులు ప్రతీ ఏడాది జరుపుకొనే తమ వృత్తికి ఆధార మయిన బల్లల పండుగను వైభవంగా జరుపుకున్నారు ఈ పండగకు ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీరామ్ పురం గ్రామ ఉపసర్పంచ్ రమణ పాల్గొని కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా తమ జీవానాదరం కి తోడ్పడే బల్లలను పసుపు కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో గ్రామమం లో రజకులు అందరు పాల్గొన్నారు.

జనసేన టీడిపి ఉమ్మడి

అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

- జనసేన రాష్ట్రప్రచార కార్య దర్శి బాబు పాలూరు వెల్లడి

- రావుపల్లి పెద్దూరు గ్రామాల్లో జనసేన జెండా ఆవిష్కరణ

గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ జనసే న ఉమ్మడి అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరు పిలుపు నిచ్చా రు. మండల పరిధిలోని రావు పల్లి, పెద్దూరు గ్రామాల్లో ఆదివారం జనసేన జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురుపాం నియోజక వర్గంలో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయానికి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కురుపాం నియోజక వర్గముకు రెండు దఫాలు శాసనసభ్యులుగా పనిచేసిన పాముల పుష్ప శ్రీవాణి నియోజకవర్గ అభివృ ద్ధికి కనీసం పట్టించుకోలేదన్నారు. ఎన్నోగిరిజన గ్రామా లకు ఎంతో ఉపయోగమైన పూర్ణపాడు లాభేసు వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసేం దుకు కృషి చేయలేదన్నారు. అదే విధంగా టిడిపి జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రావుపల్లి రహదారి పనులతో పాటు పెద్దూరు బురద వెంకటాపురం రహదారులు అభివృద్ధి చేసేందుకు తొలుత ప్రాధా న్యతను ఇస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కడ్రక మల్లేశు తో పాటు జనసైనికులు తెలుగుదేశం పార్టీ నాయకులు జి సింహా చలం తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం సమక్షంలో

మాడుగుల ఎంపిపిగా వెంకట రాజారాం

వి మాడుగుల, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: మాడుగుల మండల పరిషత్ అధ్యక్షునిగా జమ్మాదేవిపేట గ్రామానికి చెందిన తాళపురెడ్డి వెంకట రాజారాం ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గని రాజారాంకి అభినందనలు తెలిపారు. డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు స్ఫూర్తి, సహకారంతో బాధ్యతలు నిర్వహణ శ్రద్ధగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, మాజీ ఎంపీపీ రామ ధర్మాజ, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొని ఎంపిపికి అభినందనలు తెలిపారు.

పత్రి ఇంట టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు

సీతంపేట, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ యువగాలం రథసారథి నారా లోకేష్ పాలకొండ నియోజవర్గం టీడీపీ ఇంఛార్జి నిమ్మక జయకృష్ణ గారు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ ఎంతో ప్రతిస్మకం గా ప్రతి ఒక్కరికీ ప్రతి పథకం అందే విధంగా ఉండాలి అని దాని కోసం సారదు లను నియమించి ఇప్పటి నుండే ప్రజలకు తమ నాయకుడు చంద్రబాబు నాయుడు గారు వస్తె గిరిజనుల మనుగడ కోసం కృషి చేస్తాం అని అలాగే 3 ని అమలు చేస్తారు అని అలాగే శంఖారావం రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బాబు శురిటి భవిష్యత్ గారంటీ ,పథకాల కోసం కొత్తకోటలో సారథి జానకి రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది.

ఎస్సీ సామాజిక భవనానికి శంకుస్థాపన

గొలుగొండ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో గ్రామ సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల.సుజాత అభ్యర్థన మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, అనకాపల్లి ఎంపి భీశెట్టి వెంకట సత్యవతి గ్రామానికి రెండవ ఎస్సీ సామాజికి భవనానికి రూ.8లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగింది. ఈ మేరకు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉందని మరోసారిరుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు బుల్లిప్రసాద్, కృష్ణ, పెదబాబు, కొండలబాబు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించే

దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు. మరి కొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

47వార్డు కొండవాలు

ప్రాంతంలో పర్యటించిన - కె.కె రాజు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్: ప్రజలకు అందుబాటులోకి మౌలిక వసతులు విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వార్డు రాంజీ ఎస్టేట్ కొండవాలు ప్రాంతంలో స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంటిపాము కామేశ్వరి తో కలిసి పర్యటించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అనంతరం రాంజీ ఎస్టేట్ గ్రామం సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు.వార్డు పర్యటనలో వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ త్వరలో గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మరియు సీసీ మెట్లు,డ్రైన్లు నిర్మిస్తానమి హామీ అన్నా రు. ఈ కార్యక్రమంలో గురువొజి, సుకుమార్, నరసింగ్, రమేష్, భోగి, అనిల్, సాయి, సుధాకర్, ఎల్లాజి, బుల్లి బాబు, జయకుమార్, కనకరాజు, రాంజీ ఎస్టేట్ గ్రామం సేవా సంఘం ప్రెసిడెంట్ వై.ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ మహేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:పతి సంవత్సరం 3సార్లు శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈరోజు ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా అదనపు కమిషనర్ శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ముందుగా ఆయన వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లను పరామర్శించి, వైద్య సేవలో పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేత్రం నయనం ప్రధానం అని, ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని, రక్తదాన

శిబిరాలు, ఉచిత నేత్ర వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వివేకానంద సంస్థ వారు 22సంవత్సరాలుగా ఎంతో మందికి సేవలు అందిస్తూ, నిత్య అన్నదానాలు నిర్వహిస్తూ, ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ, ఎంతోమంది అనాథ తల్లులకు ఆశ్రయం కల్పించి సంరక్షిస్తున్న వివేకానంద సంస్థ వారిని, సంస్థ సభ్యులను ఆయన అభినందించారు. సంస్థకు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీనివాస్ గారిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు . ఈ వైద్య శిబిరానికి250 మంది ఓ.పి. కి హాజరు కాగా, 40 మంది ఆపరేషన్లకు ఎన్నికయ్యారు.. వివేకానంద సంస్థ వారు ఈ వైద్య శిబిరానికి వచ్చిన పేషెంట్లు అందరికీ ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. , క్యాంపు కోఆర్డినేటర్ పైడిరాజు, వాసంతి, సిస్టర్ భవాని, వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

శిలా ఫలకాలు పెట్టి పారిపోయే బ్యాచ్ టీడీపీ

భీమునిపట్నం,ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ : లోకేష్ శంఖారావం సభలో అవంతి శ్రీనివాస్ పై చేసిన విమర్శలను ఖండించారు. ఈ సందర్భంగా యలమంచిలి సూర్య నారాయణ గారు మాట్లాడుతూ లోకేష్ శంఖారావం సభలో ఎవరో రాసిన స్క్రిప్ట్ లోకేష్ చదువుతున్నాడని, లోకేష్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని, లిఅవంతి శ్రీనివాస్ చేసిన అభివృద్ధి గ్రామాలలో చూస్తే తెలుస్తుంది అని అన్నారు. కోరాడ వెంకట్రావు మాట్లాడుతూ తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శిలా ఫలకాలు పెట్టి పారిపోయే బ్యాచ్ టిడిపి వాల్లదని మీరు పలకలు పెట్టి పారిపోయిన వాటికి కూడా నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించారని మీకు దమ్ముంటే సెల్ఫీ చాలెంజ్ కి రావాలని కోరారు. జగ్గపల్లి ప్రసాద్ మాట్లాడుతూ తగరపువలస రైతు బజార్ ప్రారంభం మీకు కనబడలేదు. ఇండోర్ స్టేడియం మరమత్తులు పూర్తి చేసి అందులో క్రీడలు ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. అవి మీకు కనబడలేదు, చిల్లపేట చెరువును పనులు మీకు కనబడలేదు, పాంద్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు అవి మీకు కనబడలేదు. ఎర్రబుక్ పట్టుకొని ఎవడో రాసి ఇచ్చిన పిట్ట కథలు చదువుతూ ఊరు మీదకు బయలు దేరాడుఅని లోకేష్ కు దమ్ముంటే అవంతి శ్రీనివాస్ పోటీకి రావాలని లేకపోతే మీ చంద్రబాబు లేదా నువ్వు ఉత్తి పుత్రుడువి కాబట్టి మీ దత్త పుత్రుడని రమ్మని అన్నారు. జీరు వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి ఎన్ని కుయుక్తిలు చేసిన ఎంతమంది కలిసి వచ్చినవైస్సార్ జగన్మోహన్ రెడ్డిని ఎదిరించలేరని లోకేష్ చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యపైఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుని విమర్శించే నైతిక విలువ వారికి లేదు.టిడీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి కార్మిక మంత్రి అచ్చెంనాయుడు కార్మిక సంఘాలతో చర్చిలు పెట్టిమరి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ తర్వాత గంటా శ్రీనివాసరావు కార్మిక సంఘాలతో చర్చలు మొదలుపెట్టి సాగదీసినీరు గార్చారు.ఆ తరువాత టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి గా ఉన్న నారా చంద్రబాబునాయుడు చిట్టివలస జూట్ మిల్ ఫుట్బాల్ గ్రౌండ్లో మీటింగ్ పెట్టిన సందర్భంలో, కార్మిక సంఘాలన్నీకలిసికట్టుగా చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలపైటిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు గారికే వినతి పత్రం ఇచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు.అటువంటి మీరు మీ నాయకులుచిట్టివలస జూట్ మిల్ కార్మికుల సమస్యలపై మాట్లాడే అర్హతలేదన్నారు. పార్టీ అధికారంలో కి వచ్చిన బిలివెంటనే చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలు పట్టించుకున్ననాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. బంక సత్యం మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం పధకాలు ద్వారా 300 కోట్ల రూపాయల నేరుగా ప్రజలకు అందించే ఘనత జగన్ మోహన్ రెడ్డి గారు అవంతి శ్రీనివాస్ గారని, మీకు దమ్ముంటే ఓపెన్ డిబేట్ కు రావాలని అవంతి శ్రీనివాస్ రాజకీయాల్లోకి వచ్చిన తరువాత డబ్బులు సంపాదించలేదని కొన్ని యేళ్లుగా విద్యాసంస్థలు నడిపి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చారని భూ కబ్జా చేసి సంపాదించుకునే కర్మ ఆయనకు లేదని గతంలో గంటా శ్రీనివాసరావు మీ ప్రభుత్వంలో భూకబ్జాలు చేసి కొంత మంది ఎమ్మార్వో ఆర్ డి ఓ లు సస్పెండ్ అయిన విషయం మీరు మరిచారా లోకేష్ నీకు దమ్ముంటే రా ఓపెన్ డిబేట్ కు రౌడీషీటర్ లను పంపిస్తావా మీరే వస్తారా మేము సిద్ధం అన్నారు అదేవిధంగా పంచకర్ల సందీప్ నీకు కనీసం సర్పంచ్ అంటే తెలియదు నియోజకవర్గం గురించి తెలియదు ముందు తెలుసుకొని నోరు అదుపులో పెట్టుకో నువ్వు పవన్ కళ్యాణ్ వెనుక పక్కలు వేసుకొని బ్రతుకు తప్ప నీకు అవంతి శ్రీనివాస్ మాట్లాడే అర్హత లేదు అని అని అన్నారు. మేము కానీ మా ప్రభుత్వం కానీ మా నాయకులు కార్యకర్తలు కానీ సెంటు భూమి కబ్జా చేసినట్లు నిరూపించాలని అన్నారు. ఈ విషయం మై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కరమాని రామునాయుడు, గాడువెంకటప్పడు,బోని బంగారు నాయుడు,చిల్లా కరుణాకర్ రెడ్డి, కదిరి.యల్లాజి ,చిప్పాడ రఘు, బొడ్డు దుర్గారావు, కొండ్రు.రామసూరప్పడు, అనపర్తి సూర్య ప్రకాష్, చిల్లా వంశీ, తదితరులు పాల్గొన్నా

నేడు జీవీఎంసీలో జగనన్నకు చెబుదాం
కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం 2024 ఫిబ్రవరి 19 వ తేదీన (సోమవారం) ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయి కాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలైన విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు స్వయంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీల ద్వారా తెలియ పరుచుకోవచ్చని కమిషనర్ తెలియజేశారు

నేడు విశాఖ మ్యూజియం పునః ప్రారంభం
జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: :-మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకి చెందిన విశాఖ మ్యూజియంను నేటి నుండి పునః ప్రారంభించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ సిఎమ్.సాయికాంత్ వర్మ ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మిలాన్ 2024 సందర్భంగా విశాఖ మ్యూజియం నందు మరమ్మత్తులు చేయు నిమిత్తం జనవరి 29వ తేదీ నుండి తాత్కాలికంగా మూసివేయడమైనదని, పనులు పూర్తయినందున ఫిబ్రవరి 19వ తేదీ ఉదయం 11 గంటల నుండి సందర్శకులు సందర్శించవచ్చునని కమిషనర్ తెలిపారు.

శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ
2024 నూతన కార్యవర్గం

భీమునిపట్నం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ : భీమునిపట్నం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ 2024 నూతన కార్యవర్గం ఎంపిక ఆదివారం అమ్మవారి గుడి వద్ద 2023 కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, స్థానికులు సమక్షంలో జరిగింది.అధ్యక్షులు గా గిడుతూరి శ్రీనివాస రావు ఏ డెక్కన్ శ్రీను,ప్రధాన కార్యదర్శి గా పిరుపిల్లి రాజు, కోశాధికారిగా రాకోతు నరసింగరావుఏసింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరి గా నాగిరెడ్డి స్వామికో ఆర్డినేటర్ గా అప్పికొండ బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

జేసిఐ ఆధ్వర్యంలో
పబ్లిక్ స్పీకింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 18: సమాజానికి సేవ చేసే సంస్థల యజమానులు, సభ్యులు ముందస్తుగా నాయకత్వ లక్షణాలు, అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జోన్ 4 జేసీఐ మెంటర్ కేవీ రావు అన్నారు. జేసీఐ వాల్టెయిర్, జేసీఐ విశాఖ వ్యాలీ, జేసీఐ వైజాగ్ అచీవర్స్, జేసీఐ విశాఖ మెట్రో సంయుక్తంగా ఆదివారం నగరంలోని రాక్ డెల్ హోటల్‌లో సమర్థవంతమైన ప్రజా ప్రసంగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఇతర అంశాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల సత్వరమే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. జేసీఐ విశాఖ వ్యాలీ అధ్యక్షురాలు ఇంద్రజ శంకు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న మహిళలు సమాజంపై అవగాహన పెంచుకుని నిర్భయంగా ఎదగాలన్నారు. జేసీఐ వైజాగ్ అచీవర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించుకుని భావి తరాలకు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలుస్తారన్నారు.జోన్ 4 అధ్యక్షుడు సురేష్ గొంపా శిక్షణ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిగా కార్యక్రమానికి మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జోన్ 4 %జీజ×% మెంటార్ %ఖ౨% రావు మరియు జోన్ 4 జోన్ ట్రైనర్ రామరాజు కో-పైలట్‌గా వ్యవహరించారు దాదాపు 30 మంది శిక్షణ కార్యక్రమంలో హాజరవ్వగా ఈ సందర్భంగా సబ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

విశాఖ శారదాపీఠంలో సుబ్రహ్మణ్య ఆరాధన

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల్లో ఆదివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన నిర్వహించారు. పీఠంలో కొలువుదీరిన వల్లీ దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అభిషేకం అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు హారతులిచ్చారు. రాజశ్యామల యాగంతో పాటు లోక కళ్యాణార్థం సుబ్రహ్మణ్య హెూమం నిర్వహించారు. పీఠ

ప్రాంగణంలో వారాహి ప్రత్యంగిరా దేవి సహిత నర్తనకాళి అవతారంలో రాజశ్యామల అమ్మవారు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారి అవతారం భక్తులను ఆకట్టుకుంది. ఐదు రోజులపాటు సాగిన వార్షికోత్సవాలు సోమవారంతో ముగుస్తాయి. మహారుద్ర సహిత రాజశ్యామల యాగం పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయి

వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. రామన్న పాత్రుడు

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశాఖ జిల్లాకు చెందిన కె రామన్న పాత్రుడు నియమితులయ్యారు.పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామన్న పాత్రుడును నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పాత్రుడు పార్టీ ఆరంభం నుండి సేవలందిస్తూ బీసీ విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులుగాను, విశాఖ నగర అధ్యక్షుడు గాను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ గాను సేవలందించారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు ల మేరకు ప్రతి కార్యక్రమం నిర్వహించి గుర్తింపు పొందిన పాత్రుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నిమకానికి కారణమైన జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అనుబంద విభాగాల ఇన్చార్జి విజయసాయిరెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, ప్రాంతీయ ఉప సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు,జిల్లాలోని ఎమ్మెల్యేలు,నియోజకవర్గ సమన్వయకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నియమాకం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బీసీలను ఐక్యపరిచి పార్టీ విజయానికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

మట్టిలో మాణిక్యం భీమిలి కేజిబివి విద్యార్థి

భీమునిపట్నం, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ : భీమిలి మండలం గొల్లలపాలెంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని మండల అనూష అనే అమ్మాయి 2023-24 విద్యా సంవత్సరానికి గాను జిల్లా స్థాయిలో ఇన్స్పైర్ కి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు జిల్లాలో ఉన్న తన కార్యాలయంలో మండల అనూషను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యా కుసుమాలు మండల అనూష లాంటి అమ్మాయిలు ఎంతోమంది ఉన్నారని అన్నారు. అలాంటివారిని ప్రోత్సహిస్తూ వారిలో ఉండే టాలెంట్ ను బయటకు తీసి మిగిలిన విద్యార్థులకు కూడా ఆదర్శనీయం కావాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతీ ఏడాది ఇన్స్పైర్ అవార్డులు ఇస్తుందని అన్నారు. వీరందరూ మట్టిలో మాణిఖ్యాలని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వీరేమి తక్కువ కాదని అన్నారు. ప్రతీ తల్లితండ్రి కూడా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం లేదా కస్తూరిభా పాఠశాల లాంటి ఆదర్శనీయమైన పాఠశాలలో చేర్పించేవిధంగా ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఉన్నతమైన

శిక్షణ పొందిన క్వాలిఫైడ్ టీచర్స్ తో విద్యార్థినులకు బోధన చేయబడుతుందని, అందుకే పదవ తరగతి ఫలితాలు కూడా మంచి సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల టీచింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ కలీషా బేగం, ఏజీజిసిడిఓ గీత, ఎఫ్ఏఓ భారతి పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి, సైన్స్ టీచర్ని మరియు పాఠశాల సిబ్బందిని సమగ్ర సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది అభినందించారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. అనకాపల్లి లోక్ సభ నీ అద్భుతంగా మారుస్తా

ఆడారి కిషోర్ కుమార్ ప్రకటన
స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉంది
తెలుగుదేశం యువనేత వెల్లడి
త్వరలో ఈ యువతకు
స్కిల్ డెవలప్ ట్రైనింగ్, మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం
పార్టీ కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకూ విస్తృత ఉద్యమ పోరాటం చేశా: ఆడారి కిషోర్ కుమార్

విశాఖపట్నం,ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో అనకాపల్లి లోక్ సభ స్థానానికి టికెట్ తనకు కేటాయిస్తే అద్భుతమైన అభివృద్ధి చేయిస్తానని తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ఆడారి కిషోర్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. ఆదివారం విశాఖ లో నిర్వహించిన ఆత్మీయ సదస్సులో ఆయన తన అంతరంగాన్ని వెల్లడించారు. అనకాపల్లి పట్టణంలో నే తాను పుట్టి, ప్రాథమిక విద్య నుంచి కళాశాల వరకూ పార్టీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఉన్నత విద్య కోసం దేశంలోనే అత్యున్నత విద్యా సంస్థ హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పీజీ పూరి చేసి, అనంతరం లా లో ఎంఫిల్ చేశామన్నారు. ప్రస్తుతం న్యాయ విద్యలో పి హెచ్ డి చేస్తున్నానని తెలిపారు. స్కూల్ నుంచి పీజీ వరకూ ఆయా విద్యా సంస్థల స్టూడెంట్స్ యూనియన్ లకు అధ్యక్షునిగా పనిచేశానని తెలిపారు.నేటినుంచి విద్యార్థుల సమస్యలు, ప్రజాసమస్యల లక్ష్య సాధన కోసం ఉద్యమాలు చేసి విజయం సాధించానని తెలిపారు. ప్రజా స్వామ్య రక్షణ కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకూ విస్తృతంగా ఉద్యమాలు చేయడం జరిగిందన్నారుత్వరలోనే యువతకోసం పెర్ఫనాలిటీ డెవలప్మంట్ లో శిక్షణ, మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 10 వేల మందికి ఉపాధి కల్పించే మహా యజ్ఞం చేపడుతున్నామని తెలిపారు. వైద్య పరంగా ఎవరికైనా ఇబ్బందులు తలెత్తిన సందర్భాల్లో తగు సహకారం అందించేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉంటానని తెలిపారుఇంటికో ఉద్యోగం వస్తె ఆ కుటుంబం ఆర్థికంగా మెరుగు పడుతుందని తెలిపారు.ఒక సాధారణ యువనేత గా ఇన్ని పనులు చేయగలిగినప్పుడు, ఒక ఎంపి గా చట్ట సభకు ఎన్నికైతే మరిన్ని మెగా ప్రాజెక్ట్ లు విజయ వంతంగా నిర్వహించాలని తెలిపారు.అనకాపల్లి లోక్ సభ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రత్యేక బ్లు ప్రింట్ ఉందనీ తెలిపారు. స్థానికంగా. ఉన్న సమస్యల పై పూర్తి అవగాహన, ప్రజా బలం, సామాజిక వర్గం మద్దతు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.తెలుగు దేశం పార్టీ కోసం అన్ని వేళలా నిబద్ధత కల్గిన కార్యకర్త గా పనిచేశానని ఆడారి కిషోర్ కుమార్ తెలిపారు. గత నాలుగు న్నర ఏళ్లుగా పార్టీ ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల్లో సైతం గల్లి నుంచి ఢిల్లీ వరకూ విస్తృతంగా ఉద్యమాలు చేశానన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో హైదరాబాద్ లో రోడ్ల రాస్తారోకో, దిష్టి బొమ్మ దగ్ధం, విమనంలోను , విశాఖ విమానాశ్రయం లోనూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేసి దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిననీ తెలిపారు. ఢిల్లీ వేదికగా పార్లమెంట్ మీడియా పాయింట్ , జంతర్ మంతర్, విజయ్ ఘాట్, ఇండియా గేట్, ఆంధ్ర భవన్, తదితర ప్రాంతాల్లో శీర్షాసనం, క్యాండిల్ ర్యాలి లు చేశామన్నారు.తన అర్హతలు, గత ఉద్యమ చరిత్ర పూర్తిగా పరిశీలించి, తన అభ్యర్థిత్వాన్ని అనకాపల్లి లోక్ సభ టికెట్ తనకు కేటాయించాలని సదస్సు వేదికగా మరొక్కసారి తెలుగు దేశం అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లకు విన్నపం అందించారు.

ఎంపీ ఎంవీవి పై వ్యక్తిగత దూషణలు తగవు
- తూర్పు నియోజకవర్గం వైసీపీ మహిళా నాయకులు

ఆరిలోవ, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్) ఎదుటివారిపై వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు వారి స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ మహిళా విభాగం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం లాసన్స్ బే కాలనీ, విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బలపరిచిన నాయకుడు మా ఎంవివీ సత్యనారాయణ అన్నారు. ఏ రోజు ఏ ప్రాంతంలో గాని ఎక్కడైనా గాని ఎంవివి సత్యనారాయణ ఎవరిపైన వ్యక్తిగత దూషణలు చేయ లేదని, మాకు యాదవ కులంతోపాటుగా అన్ని కులాలు మాకు సమా నమేనని యాదవ కులాన్ని అవమానించలేదని కేవలం వ్యక్తిగతంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు మాత్రమే ఆయన ఖండించే దిశగా వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఎదుటి వారిపై వ్యక్తిగత దూషణలు చేసినప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని మహిళలు ఎద్దేవా పలికారు. అదేవిధంగా తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులుగా యాదవ సామజిక వర్గానికి చెందిన మొల్లి అప్పారావుపై ఓవైపు వ్యక్తిగత దూషణలు, చేసి వ్యంగంగా మాట్లాడడం అది సరికాదన్నారు. మొల్లి అప్పారావు పై వ్యక్తిగ త దూషణలు చేస్తే ఇంటికి వచ్చి చెప్పుతో కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరె క్టర్ పీలా జోషిలా,16 వ వార్డు మహిళా ఒమ్మి పోలరత్నం, మాజీ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ పిల్లా సత్యవతి, సింహాచలం దేవస్థానం బోర్డు మెంబర్ చంద్రకరత్నం, 13వ వార్డు వైసిపి మహిళా అధ్యక్షురాలు కె శిరీషా, వైసీపీ సీనియర్ నాయకురాలు కె సంధ్య, ఇప్పిలి పార్వతి, సకీనా, వెంకటలక్ష్మి శశికళ పాల్గొన్నారు.

పెందుర్తి నియోజకవర్గానికి
కాంగ్రెస్ పార్టీ రాజకీయ పరిశీలకులుగా" శంకర్"

నక్కపల్లి(మేజర్ న్యూస్)అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పెందుర్తి నియోజకవర్గానికి రాజకీయ పరిశీలకులుగా నక్కపల్లి కి చెందిన జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ ను జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ శ్రీనివాసరావు సిఫార్సు మేరకు పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి నియమించారు. ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో శంకర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, పార్లమెంట్ పార్టీ నాయకులు అన్నాజీ ల సమక్షంలో అందజేశారు. పెందుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, యూత్ కాంగ్రెస్ నాయకత్వాన్ని, మహిళలను ,అనుబంధ సంఘాలను కలుపుకొని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా శంకర్ స్థానిక విలేకరులకు తెలిపారు. తనపై నమ్మకంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగత శ్రీనివాస్, పార్లమెంట్ పరిస్థితులు అన్నాజీ, జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఆరిలోవ ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్)జీవీఎంసీ 9వ వార్డు జోడుగుళ్ల పాలెంలో ఆదివారం శ్రీ మరిడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు వైసిపి సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్ తో కలిసి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి వేకువజాము నుండి విశేష హెూమములు, యంత్ర సహిత దృవమూర్తి ప్రతిష్ట, దర్పదర్శనము,తొలిదర్శనము పూర్ణాహుతి స్వస్తి ఆలయ ప్రధాన అర్చకులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్సకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్ చంద్ర